teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 204 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 21 నవంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని కోరిన అడ్వకేట్స్... నవంబర్ 26కు విచారణ వాయిదా**




హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# ధాన్యం సేకరణలో ఏటా దగా!

**నానా యాతన పడుతున్న రైతులు**



ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది.

తీన్మార్ న్యూస్ డెస్క్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి

మిగతా 2 లో



# కబలిస్తున్న కాలుష్యం

**కాలుష్యం కారణంగా పాఠశాలలకు సెలవులు**

వాహనాల రాకపోకలపై ఆంక్షలు

ఉత్తర రాష్ట్రాలలో తీవ్రమైన కాలుష్యం సమస్య

కట్టడి చేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వం నిర్ణయం

పరిస్థితిని బట్టి మరిన్ని రోజులు పొడిగించే ఛాన్స్




తీన్మార్ న్యూస్ డెస్క్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాలుష్యం కారణంగా ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. ఉత్తర భారత రాష్ట్రాలను ప్రస్తుతం తీవ్రమైన కాలుష్యం సమస్య వేధిస్తున్న నేపథ్యంలో దాన్ని కట్టడి చేసే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పరిస్థితిని బట్టి మరిన్ని రోజులు సెలవులు పొడిగించే ఛాన్స్ ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇక ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని వాహనాల రాకపోకలపై నిర్మాణ రంగ పనులపైనా ఆంక్షలను విధించింది. అవసరం ఉంటేనే బయటకు రావాలని అధికారులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాల్లో

మిగతా 2 లో




02

## రేవంత్‌రెడ్డిని లేఖ ద్వారా ప్రశంసించిన రాహుల్ గాంధీ

గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం చట్టం శుభ పరిణామం

రాష్ట్రంలో ప్రజా సంప్రదింపులు జరపాలని సూచనలు



## తెలంగాణలో రెండు రోజుపాటు పర్యటించునున్న రాష్ట్రపతి

తెలంగాణ బ్యూరో, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నుంచి తెలంగాణలో రెండు రోజుల పర్యటనకు రానున్నట్లు రాష్ట్రపతి భవన్ తెలిపింది. నవంబర్ 21న(నేడు) హైదరాబాద్‌లో జరిగే

మిగతా 2 లో

# మిడ్‌మానేరు భూ నిర్వాసితులకు ₹236 కోట్లు



**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**ఎల్లంపల్లి భూ సేకరణకు రూ.5 కోట్ల కేటాయింపు**

**కాళేశ్వరం ప్యాకేజీ 9పనులకు రూ. 11.79కోట్లు**

**పలు పనులకు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్**

వేములవాడ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్ల దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. సుమారు రూ.679 కోట్ల పనుల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు భూ సేకరణకు రూ.5కోట్లు, కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులకు

మిగతా 2 లో



## కాంగ్రెస్ సిద్ధాంతాలు దివాళా పరిస్థితులకు దిగజారుస్తున్నాయ్

తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

కేంద్ర బొగ్గు, గణుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ సిద్ధాంతాలు దివాళా తీసే పరిస్థితులకు దిగజారుస్తాయని, తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కేంద్ర బొగ్గు, గణుల శాఖమంత్రి కిషన్ రెడ్డి సూచించారు. హిమచల్ ప్రదేశ్ పరిస్థితిపై ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తెలంగాణ ప్రజలను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన పరిమితులు లేకుండా ఇచ్చే ఉచితాలు

మిగతా 2 లో



## ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

వాంతులు, విరేచనాలు.. అపస్మారక స్థితిలోకి విద్యార్థులు

చికిత్స నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలింపు

ఘటనపై రేవంత్‌రెడ్డి ఆరా.. సమగ్ర నివేదికకై కలెక్టర్ కు ఆదేశాలు

.. వివరాలు 2లో

## దేశవ్యాప్తంగా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల తొలగింపు

ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్రం కట్టుబడి ఉంది

ఈకేవైసీ ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటన




.. వివరాలు 2లో



## నవంబర్ 25 నుంచి పార్లమెంటు సమావేశాలు

**ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం**

న్యూ ఢిల్లీ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): నవంబర్ 25 నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఈ నెల 24న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో

మిగతా 2 లో



## పేదల భూములు కాజేసిన పింక్ చొక్కాలు


**రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి ఆరోపణలు**

**తిరిగి పేదలకు పంచుతాం**

కరీంనగర్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ధరణి చట్టంతో పేదల భూములను పింక్ చొక్కాల వారు కాజేశారని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం వేములవాడలో ప్రభుత్వ విప్

మిగతా 2 లో

## ఈ నెల 22 నుంచి ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): సెక్రటేరియెట్ ఉద్యోగుల పనితీరు, భద్రతను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేషియల్ అటెండెన్స్‌ను తీసుకురావాలని నిర్ణయించింది. దీంతో ఇప్పటిదాకా ఉన్న రిజిస్టర్లలో సంతకం చేసే పద్ధతికి ఇక ఎండ్ కార్డ్ పలకనుంది. సర్క్యులేటింగ్ ఆఫీసర్లు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు ప్రతి ఒక్కరి అటెండెన్స్‌ను ఇకపై ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్

మిగతా 2 లో

# కబళిస్తున్న కాలుష్యం

మొదటి పేజీ తరువాయి

ఆన్ లైన్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఉత్తర భారత రాష్ట్రాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రాలో కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు ప్రభుత్వాలు తక్షణ చర్యలు అమలు చేస్తున్నాయి. ప్రభావిత రాష్ట్రాల్లో గాలి నాణ్యత సూచీలు ప్రమాదకరమైన స్థాయికి మించి నమోదు అవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. హర్యానాలో గాలి నాణ్యత సూచీ ఏక్యూఐ 320 నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగానే రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 5వ తరగతి వరకు విద్యార్థులకు హర్యానా సర్కార్ సెలవులు ప్రకటించింది. ఈనెల 22వ తేదీ వరకు ఈ సెలవులు కొనసాగుతాయని వెల్లడించింది. స్థానిక గాలి నాణ్యత పరిస్థితులను బట్టి సెలవును పొడిగించడానికి లేదా ఆన్ లైన్ తరగతులకు మార్చేందుకు డిప్యూటీ కమిషనర్స్ ను అనుమతిస్తూ డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాలు జారీ చేసింది. కాగా అధికారికంగా ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ పంజాబ్ ప్రభుత్వం కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. గాలి నాణ్యత సూచీ 207 నమోదు అవ్వడంతో ముందస్తుగానే జాగ్రత్త చర్యలు తీసుకుంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని ద్రుష్టిలో ఉంచుకుని పాఠశాలలకు సెలవు ప్రకటించే అవకాశం ఉంది. తీవ్రమైన గాలి కాలుష్యం ద్రుష్ట్యా పాఠశాలలను మూసివేసి ఆన్ లైన్ తరగతులను నిర్వహిస్తున్నారు. అయితే బోర్డు పరీక్షలకు సిద్ధమవుతున్న 10,12 తరగతుల విద్యార్థులు మాత్రం పాఠశాలలకు రావాలని తెలిపింది.



## పేదల భూములు కాజేసిన పింక్ చొక్కాలు

మొదటి పేజీ తరువాయి

ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో పొంగులేటి పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేశాం. రాబోయే నాలుగు ఏళ్ళలో 20 లక్షల ఇళ్ళు నిర్మించి ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్ళు నిరంతర ప్రక్రియ ప్రతి పేదవాడికి పక్కా ఇళ్ళు ఉండాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ రెవెన్యూ చట్టం 2024 రాబోతోంది. ధరణి చట్టంతో పేదల భూములను పింక్ చొక్కాల వారు కాజేశారు. ఆ భూములను ప్రజా ప్రభుత్వం తీసుకుని పేదలకు పంచి పెడుతాం అని పొంగులేటి తెలిపారు.

## నవంబర్ 25 నుంచి పార్లమెంటు సమావేశాలు



మొదటి పేజీ తరువాయి

పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. ఈ నెల 25 నుంచి మొదలయ్యే పార్లమెంట్ సమావేశాలు డిసెంబరు 20న ముగుస్తాయి. ఈ క్రమంలో పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. మరోవైపు శీతాకాల సమావేశాల నేపథ్యంలో పార్లమెంటులో ఏర్పాట్లను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరిశీలించారు. ప్రభుత్వం తన ఎజెండాను ప్రతిపక్షాలకు తెలియజేయడానికి పార్లమెంటులో ఏయే పార్టీలు చర్చించాలనుకుంటున్న అంశాలపై చర్చించడానికి సమావేశాలకు ముందు అఖిలపక్ష సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా ఏర్పాటు చేస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పలు కీలక అంశాలపై లోకసభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. అలాగే, పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ సమావేశాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై జేపీసీ నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. అలాగే జమిలీ ఎన్నికలకు సంబంధించిన బిల్లునూ తీసుకురావడనికి ప్రభుత్వం యోచిస్తోంది.

## 1400 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్, ఫుడ్ కలర్స్‌ను సీజ్

### హైదరాబాద్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల విస్తృత తనిఖీలు

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. కాటేదాన్ లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నారని సమాచారం రావడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. నియమాలకు విరుద్దంగా ఎలాంటి అనుమతి లేకుండా అల్లం-వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఇందులో నిర్వాహకులు సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఉమానీ ఫుడ్స్, ఎస్కేఆర్ ఫుడ్స్ లో 1400 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్ తో పాటు 50 కిలోల సింథటిక్ ఫుడ్ కలర్స్ ను సీజ్ చేశారు. ఇంకా తయారీ కేంద్రాల్లో అపరిశుభ్రవాతావరణం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.



## మిడ్‌మానేరు భూ నిర్వాసితులకు

# రూ.236 కోట్లు

మొదటి పేజీ తరువాయి

రూ.11 కోట్ల 79 లక్షలు విడుదల చేశారు.



- రూ.236 కోట్లతో మిడ్ మానేరు రిజర్వాయర్ భూ నిర్వాసితులకు 4696 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.166 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల పాస్టర్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- వేములవాడ పట్టణంలో నూలు డిపో ప్రారంభం
- రూ.47 కోట్ల 85 లక్షలతో మూల వాగు నుంచి రాజన్న ఆలయం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన
- రూ.42 కోట్లతో రుద్రంగి మండలంలో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.28 కోట్లతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం
- వేములవాడ పట్టణంలో్న రూ.కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ.4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభోత్సవం
- రూ.3 కోట్ల 80 లక్షలతో వేములవాడ పట్టణంలో మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన
- వీర్నపల్లిలో రూ.కోటితో పి.హెచ్.సి నిర్మాణం,
- మేడిపల్లిలో రూ.5 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

## ధాన్యం సేకరణలో ఏటా దగా !

మొదటి పేజీ తరువాయి

దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు.

## దేశవ్యాప్తంగా 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల తొలగింపు



న్యూ ఢిల్లీ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): సమర్థవంతమైన, పారదర్శకమైన ప్రజా పంపిణీ వ్యవస్థకు కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 5.8 కోట్ల రేషన్ కార్డులు నకిలీగా తేల్చి తొలగించినట్లు బుధవారం వెల్లడించింది. ఆధార్ ధ్రువీకరణ, ఈకేవైసీ ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటన విడుదల చేసింది. ఇప్పటివరకు పీడీఎస్ లబ్ధిదారుల్లో 64 మంది మాత్రమే ఈకేవైసీ పూర్తి చేశారని తెలిపింది. మిగిలిన లబ్ధిదారుల కోసం ఈ కేవైసీ ప్రక్రియ కొనుసాగుతున్నదని తెలిపింది. ఇప్పటి వరకు 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌగధరల దుకాణాలకు ఈ పోస్ పరికాలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేసింది.

### ఈ నెల 22 నుంచి ఉద్యోగుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

ద్వారానే నమోదు చేయాలని పేర్కొంటూ మంగళవారం సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 22 నుంచి ఉద్యోగుల ఫేషియల్ ఐడెంటిటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడతామన్నారు. శాఖలవారీగా ఉద్యోగులు, అధికారులకు మెసేజ్ ద్వారా రిజిస్ట్రేషన్ డేట్, టైమ్, స్లాట్ వివరాలను పంపిస్తామన్నారు.

## రేవంత్ రెడ్డిని లేఖ ద్వారా ప్రశంసించిన రాహుల్ గాంధీ



Revanth Reddy
@revanth_anumula · Follow

Dear @RahulGandhi Ji

All of our work is inspired by your vision, ideas and work. It gives us more energy that the Telangana Caste Survey has made you feel proud.

We will make the Telangana State Gig Workers' Policy comprehensive, inclusive,fair and pioneering, in line with your··· Show more

తెలంగాణ బ్యూరో, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం చిరుద్యోగుల సంక్షేమానికి చట్టం తీసుకురావడం పట్ల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు. ముసాయిదా చట్టం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. రాహుల్ గాంధీ రేవంత్‌కు రాసిన లేఖలో గిగ్ (అసంఘటిత) వర్కర్ల సంక్షేమం కోసం మీరు చట్టం తీసుకురావలనుకోవడం శుభ పరిణామం. అయితే ముసాయిదా చట్టం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంప్రదింపులు జరపాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. అన్ని పార్టీల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవడం ద్వారా చట్టం పటిష్టంగా, ప్రభావవంతంగా, అర్థవంతంగా ఉంటుంది. ఈ రంగం కోసం భవిష్యత్తు నిబంధనలను రూపొందించడంలో కూడా ఈ ప్రక్రియ దోహదపడుతుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియలో నేను భాగమైనందుకు సంతోషిస్తున్నా. సుస్థిరమైన గిగ్ ఎకానమీని నిర్మించడంలో తెలంగాణ ముందుంటుందని నమ్మకం ఉంది. అని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ కార్మికుల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని, వారి సామాజిక భద్రతకు చట్టాన్ని రూపొందించడానికి కట్టుబడి ఉందని రాహుల్ లేఖలో రాసుకొచ్చారు. కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఈ దిశగా అనేక చర్యలు తీసుకున్నాయని, రాజస్థాన్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ కార్మికుల సంక్షేమానికి చట్టం చేసిన మొదటి రాష్ట్రమని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పంపిన లేఖను నవంబర్ 11న రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ప్రియమైన రాహుల్ గాంధీకి మేమంతా మీ దార్శనికత, ఆలోచనల నుంచి ప్రేరణ పొందాం. తెలంగాణలో కుల గణన మిమ్మల్ని గర్వించేలా చేసింది. ఇది మాకు మరింత శక్తినిస్తుంది అని కోట్ చేశారు.

## తెలంగాణలో రెండు రోజుపాటు పర్యటించనున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

కోటి దీపోత్సవం-2024'లో ముర్ము పాల్గొననున్నట్లు రాష్ట్రపతి భవన్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. నవంబర్ 22న హైదరాబాద్‌లో జరిగే లోకమంతన్-2024లో రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం చేస్తారు. ఫ్యూజన్ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్, విద్యార్థులు ఇటీవల న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సంభాషించారు. ఎంపికైన నలుగురు విద్యార్థులకు రాష్ట్రపతిని కలిసే అవకాశం లభించింది. ప్రతి యేటా శీతాకాల విడిదిగా తెలంగాణకు రాష్ట్రపతి పర్యటించడం ఆనవాయితీ. శీతాకాల పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన చేపట్టనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన ఈ నెల 21, 22వ తేదీల్లో ఉండనుంది.

## కాంగ్రెస్ సిద్ధాంతాలు దివాళా పరిస్థితులకు దిగజారుస్తున్నాయ్

మొదటి పేజీ తరువాయి

ఎక్కడికి దారితీస్తాయో హిమాచల్ ప్రదేశ్ ను చూస్తే అర్థమవుతుందని, విద్యుత్ కంపెనీల బకాయిలు చెల్లించటానికి ప్రభుత్వ భవనాలను వేలం వేసే దుస్థితికి హిమాచల్ ప్రదేశ్ చేరిందని తెలిపారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులను సరిగా అర్థం చేసుకోకుండా ఎన్నికలలో విజయం కోసం ఇచ్చే హామీలు రాష్ట్రాలను దివాళా తీసే పరిస్థితికి దిగజారుస్తాయనే దానికి హిమాచల్ ప్రదేశ్ ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఇక మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పీకల్లోతు అప్పుల్లో ముంచితే, ప్రస్తుతం అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను నిండా ముంచి దివాళా తీయించాలని కంకణం కట్టుకొని పాలన సాగిస్తోందని సంచలన ఆరోపణలు చేశారు. అంతేగాక తెలంగాణ ప్రజలారా! కాంగ్రెస్ ప్రభుత్వంతో తస్మాత్ జాగ్రత్త అని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

## ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులకు తీవ్ర అస్వస్థత



నారాయణపేట జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా సుమారు 100 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయినట్టు సమాచారం. మధ్యాహ్న భోజనం ఆరగించిన విద్యార్థులు వాంతులు, విరేచనాలు చేసుకుని అపస్మారక స్థితిలోకి వెళ్లారు. ఫుడ్ పాయిజన్ అయినట్లుగా గుర్తించిన ఉపాధ్యాయులు, సిబ్బంది హుటాహుటిన విద్యార్థులను చికిత్స నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించారు. అందులో ప్రస్తుతం ఐదుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. తాజాగా, ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా తీశారు. ఫుడ్ పాయిజన్‌పై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఆరని కాష్టంలా మణిపూర్

మణిపూర్ మంటలు ఆరని కాష్టంలా మారాయి. ఏడాదిన్నర తర్వాత కూడా మణిపూర్ ఘర్షణల్లో శాంతి రాలేదు. పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. తాజాగా చెలరేగిన హింసతో అఫ్సాను రంగంలోకి దింపింది కేంద్రం. దీనితో భద్రతా దళాలు, మిలిటెంట్ల మధ్య కాల్పులు ఆందోళనను మరింత పెంచుతున్నాయి. రెండు తెగల మధ్య అల్లర్లు, ఇప్పుడు మిలిటెంట్లకు, ప్రత్యేక బలగాల మధ్య ప్రత్యక్ష యుద్ధానికి దారితీసినట్లు అనిపిస్తోంది. ఏకంగా, ముఖ్యమంత్రి, మంత్రులు ఇళ్లపై ఆందోళనకారులు దాడులు చేస్తున్నారు. ఏడాదిన్నర దాటుతున్నా మణిపూర్‌లోమంటలు ఆరలేదు. రోజు రోజుకూ నిరసనలు పెరుగుతూనే ఉన్నాయి. ఆందోళనలతో ఇంఫాల్ లోయ అట్టుడుకుతోంది. నిరసనకారులు ఇప్పుడు ఏకంగా రాజకీయ నాయకుల నివాసాలే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు. ఏకంగా సీఎం వ్యక్తిగత నివాసానికి నిప్పంటించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేలు, పలువురు బీజేపీ నేతల ఇళ్లపై ఆందోళనకారులు దాడులకు తెగబడ్డారు. వీరిలో మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ అల్లుడు రాజ్‌కుమార్ సింగ్ నివాసం కూడా ఉంది. నవంబర్ 16 సాయంత్రం బీరేన్ సింగ్ ఇంటిపైనా దాడికి ప్రయత్నించడంతో నిరసనకారులను చెదరగొట్టడానికి టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించారు. అయినా సరే ఆందోళనకారులు వెనక్కి తగ్గలేదు. అతికష్టంతో వారిని అక్కడ నుంచి చెదరగొట్టాల్సి వచ్చింది. అయితే, దాడి జరిగిన సమయంలో సీఎం బీరేన్ సింగ్ ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఆ సమయంలో బీరెన్ సీఎం కార్యాలయంలో ఉన్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల కిందట కనిపించకుండా పోయిన మైతీ తెగకు చెందిన ఇద్దరు పిల్లలు, ఒక మహిళ సహా ఆరుగురు జిరి నదిలో శవాలై తేలడం తాజా నిరసనలకు కారణమని తెలుస్తోంది. నవంబర్ 16 ఉదయం ఇంఫాల్ వెస్ట్‌లో ఉండే ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సపమ్ రంజన్ లాంఫెల్ సనకీతెల్ నివాసంపై నిరసనకారులు దాడికి ప్రయత్నించారు. మంత్రితో వాగ్వాదానికి దిగారు. ఇటీవల జరిగిన ముగ్గురి హత్యకు సంబంధించిన అంశాలు క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తామని మంత్రి మాటిస్తూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే రాజీనామా చేస్తానని హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. అదే సమయంలో.. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని ఖురాయ్ ప్రాంతంలోని ఉన్న మరో మంత్రి ఎల్ సుసీంద్రో సింగ్ నివాసాన్ని కూడా ఆందోళనకారులు ముట్టడించారు. సుసీంద్రో సింగ్ నివాసంపై దాడికి యత్నించారు. ముందే పసిగట్టిన పోలీసులు వారిపై టియర్ గ్యాస్ ప్రయోగించి, చెదరగొట్టారు. ఇక, ఇంఫాల్ వెస్ట్‌లోని సగోల్‌బంద్ ప్రాంతంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ ఇమో సింగ్ నివాసంపై ఆందోళనకారులు దాడి చేశారు. ఇంటి ఎదుట బైఠాయించి 24 గంటల్లో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో ఆగ్రహంతో బిజెపి ఎమ్మెల్యే ఇంటిని ధ్వంసం చేశారు. ఆస్తులకు నిప్పు పెట్టారు. అయితే, మణిపూర్‌లో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో పరిస్థితి చేజారడంతో పశ్చిమ ఇంఫాల్‌లో నిరవధిక కర్ఫ్యూ విధించారు. ఇంఫాల్ లోయతో పాటు ఏడు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. మైతీల హత్యలపై న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. చేజారుతున్న పరిస్థితుల దృష్ట్యా సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టం ? అఫ్సాను తిరిగి విధిస్తున్నట్లు కేంద్రం ప్రకటించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఇంఫాల్ జిల్లాలోని సెక్మయ్, లాంసంగ్, లామ్‌లై, జిరిమామ్ జిల్లాలోని జిరిబామ్, కాంగ్‌పోక్పి జిల్లాలోని లైమాఖోంగ్, బిష్ణుపూర్ జిల్లాలోని మాయిరంగ్ ప్రాంతాలలో ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు ప్రకటించింది. దీనితో, భద్రతా దళాలకు, మిలిటెంట్లకు మధ్య ప్రత్యక్ష యుద్ధాన్ని తలపించే వాతావరణం నెలకొంది. తాజాగా దళాలకు, మిలిటెంట్లకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది మిలిటెంట్లు మరణించారు. ఈ హింసాకాండపై స్పందించిన కేంద్రం.. శాంతిభద్రతల పునరుద్ధరణకు భద్రతా బలగాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో, "భద్రతా పరిస్థితి సమీక్షించడానికి, ఆందోళనకర ప్రాంతాల్లో తిరుగుబాటు గ్రూపుల కార్యకలాపాలను నియంత్రించడానికి భద్రతా బలగాలను మొహరించినట్లు" పేర్కొన్నారు. తీవ్రమైన ఆందోళన నేపథ్యంలో మైతీలు అధికంగా ఉన్న లోయ ప్రాంతంలోని మొత్తం ఐదు జిల్లాల్లో అఫ్సాను విధించడంపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో అమలు చేస్తున్న సాయుధ బలగాల ప్రత్యేక అధికారాలు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. భద్రతా దళాలకు విస్తృత అధికారాలను కల్పిస్తున్న ఈ చట్టంపై మణిపూర్ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘర్షణను తగ్గించడంలో, అఫ్సా తిరిగి విధించడాన్నిఅడ్డుకోవడంలో మంత్రులు, శాసనసభ సభ్యులు విఫలమయ్యారని నిరసనకారులు విమర్శిస్తున్నారు. కాగా, గతంలో తీవ్రమైన వివాదాలకు కారణమైన ఈ చట్టాన్ని సమీక్షించి, ఉపసంహరించుకోవాలని బీరెన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ఇంత జరుగుతున్నప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్‌ను పట్టించుకోవట్లేదనీ.. విదేశీ పర్యటనలపూ చూపిస్తున్న శ్రద్ధ మణిపూర్‌పై ఎందుకు లేదనీ, ప్రతిపక్ష కాంగ్రెస్ విమర్శిస్తోంది. అఫ్సా చట్టం అందించే ప్రత్యేకమైన అధికారాలతో దళాలు ఏం చేసినా వారిపై చట్టపరమైన చర్యలు ఉండవు. గతంలో ఈ చట్టాన్ని తొలగించాలని ఈశాన్య రాష్ట్రాల్లో తీవ్రమైన నిరసనలు జరిగాయి. ఇరోమ్ షర్మిలా చాను అనే మైతీ తెగకు చెందిన మహిళ 16 సంవత్సరాలు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఎట్టకేలకు, కేంద్రం దాన్ని సవరించినప్పటికీ.. ఇప్పుడు మళ్లీ దాన్ని విధిండంపై ఆందోళనలు చెలరేగుతున్నాయి

# లక్నవరంలో మూడో ద్వీపం

**– రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం**
**– పర్యాటక ప్రాంతాలలో ఉల్లాసాన్ని పొందండి**
**– ప్రపంచంలో లేనివి మనరాష్ట్రంలో వున్నాయి**
**– ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు**

ములుగు జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్ ను?) ప్రొహిబిషన్ ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటం పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు. ఐలాండ్ అనుభూతి పొందేందుకు



అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని సుందరీకరించారని చెప్పారు. చూసినంత దూరం నీరు, చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గవిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయగా మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు. ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని, ఐదు సంవత్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు.

వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తారని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షును పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వాని 250 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సుందరీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ధ్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉడటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతాల్లో ద్వీపాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయనన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. పర్యటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన నాయకత్వంలో దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంతోంది

**– సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రసంగం మరియు ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమంలో భాగంగా బుధవారం మీ అందరినీ కలిసే అవకాశం నాకు లభించింది. దీనిని నేను చాలా ఆశీర్వాదంగా భావిస్తున్నాను. మిల్లెట్ ప్రాసెస్సింగ్ యూనిట్ చాలా బావుంది. మిల్లెట్స్ తో చేసిన స్వీట్స్ అద్భుతంగా ఉందని కేంద్ర వినియోగదారులు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి నిమూబెన్ జయంతి బాయ్ బంబానియా తెలిపారు. బుధవారం రేగొండ మండలం, చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ పరిశ్రమ ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు మిల్లెట్స్ తో తయారు చేసిన మల్టీ గ్రేన్ జావ, రాగి లడ్డు రుచి చూసి చాలా బావుందని తెలుగులో అభినందించారు. ఈ సందర్భంగా వైద్య, డిఆర్డీఏ, మత్స్య, వ్యవసాయ, ఉద్యాన, సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళు పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోది దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటోందని తెలిపారు. గత 10 సంవత్సరాలలో ప్రతి రంగం మిషన్ మోడ్‌లో అభివృద్ధిలో ఉందని పేర్కొన్నారు. దేశంలోని ఏ మూలా కూడా అభివృద్ధికి నోచుకోకుండా ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం నిరంతర మార్గదర్శకత్వంలో పని చేస్తోందని పేర్కొన్నారు. నేడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద



ఆర్థిక వ్యవస్థగా ఉందని, మన దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ యొక్క అభివృద్ధి ప్రయోజనాలను ప్రతి భారతీయుడు పొందేలా చూస్తున్నారని తెలిపారు. దేశంలో అత్యంత వెనుక బడిన అభివృద్ధి చెందని 112 జిల్లాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నీతి ఆయోగ్ యాస్పి రేషనల్ జిల్లాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2017లో ఆకాంక్షాత్మక జిల్లా కార్యక్రమం ప్రారంభించబడిందని అన్నారు. ఆకాంక్ష జిల్లా కార్యక్రమం కేవలం ప్రభుత్వ పథకం మాత్రమే కాదని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను మన సమాజంలోని చివరి వ్యక్తికి కూడా అందించాలనే లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని తెలిపారు. అందుకే ఆకాంక్ష జిల్లాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ జిల్లాల్లోని ప్రతి వ్యక్తికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం మీ ఇంటి వద్దే ఉందని పేర్కొన్నారు. ఈ రోజు నేను ప్రధాన మంత్రి గారి సూచనల మేరకు మిమ్మల్ని కలవడానికి ఇక్కడికి వచ్చానని, ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, మీ అందరి సహకారంతో భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి మరింత ఊతం ఇచ్చేందుకు వచ్చానని. పేర్కొన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ అనే నినాదంతో అందరు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అంతకు ముందు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన చేసి ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యాస్పిరేషన్ లక్ష్యాలు సాధనలో ముందంజలో ఉన్నందుకు ప్రత్యేక నిధులు 10.కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. చెల్పూర్ మిల్లెట్ యూనిట్ నుండి తయారు చేసిన మిల్లెట్ ఆహార పదార్థాలు అంగన్ వాడి కేంద్రాల్లోకి చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీలకు పోషకాహారం అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. యాస్పి రేషనల్ పారా మీటర్ల క్షేత్ర స్థాయిలో పరిశీలనకు జిల్లాకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలల్లో అదనపు కార్యదర్శి ఖుష్బూ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ. మంగిలాల్, సిపిఓ బాబూరావు, డిఆర్డీఓ అవినాష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, ఉద్యాన అధికారి సంజీవ రావు, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సంక్షేమ అధికారి చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడకల ఇండ్ల పంపిణీకి మోక్షం ఎప్పుడు

**– ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బాధాకరం : డివైఎఫ్ఐ**

హనుమకొండ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఇప్పటికి రెండు పడకల గదులు పూర్తయి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ వాటిని పంపిణీ చేయకపోవడం లో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, కార్యదర్శి డి.తిరుపతి ప్రశ్నించారు. బాలసముద్రంలోని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించారు. గత ప్రభుత్వం పంపిణీ చేయని ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నగరంలో ఉన్న ఇండ్లను ఇప్పటివరకు ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన కాళోజి కళాక్షేత్రం కు కనుచూపు దూరంలో ఉన్న రెండు పడకల ఇండ్ల ప్రారంభం అసలు ప్రస్తావనే లేదని, గతంలో అక్కడ ఉన్న లబ్ధిదారులు నిరాహార దీక్ష చేస్తుంటే త్వరలో ప్రారంభం ఇస్తామని హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి పర్యటనలో ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని అన్నారు. రెండు పడక






లైన్లు కాంగ్రెస్ హయాంలోనే పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పటికీ ఇన్నిసార్లు ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చిన కనీసం దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. చాలామంది నిరుపేదలు నిలువ నీడ లేక దాని చుట్టుపక్కల గుడిసెలు వేసుకొని పదేళ్ల నుంచి జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ మాత్రం జరగడం లేదన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్ లు నిర్మాణం చేస్తే వాటిని పంపిణీ చేయకపోవడం వల్ల చెట్లకు విష జంతువులకు నిలయంగా మారుతుందని, కనీసం అధికారులు వాటి శుభ్రత మీద కూడా దృష్టి సారించడం లేదని చెత్త, చెట్లు, వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉందని, ప్రభుత్వము నిర్మాణం చేసి గాలికి వదిలేసినట్లుగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకొని అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, ముఖ్యమంత్రి సభలో కనీసం డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీ ప్రస్తావన లేకపోవడం పేద ప్రజలను అవమానపరిచినట్లుగా ఉందని, హనుమకొండ లో అంబేద్కర్ నగర్, జితేందర్ సింగ్ నగర్, న్యూ శాయంపేట లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనిల్, రాజు, కుమార్, నవీన్ మహేష్ లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



పెద్దమందడ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు రాములు కుమారుడు మాజీ వార్డ్ సభ్యుడు యాదగిరి వివాహానికి వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్ వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపికైన గ్రూప్ – 4 అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం, రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్ – 4 పరీక్షలో జనగామ జిల్లా నుంచి (54) మంది ఎంపికయ్యారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేడు (50) మందికి ధ్రువ పత్రాల పరిశీలన పూర్తయినట్లు వివరించారు. మిగిలిన (4) మంది అభ్యర్థులు రేపటి (21-11-24)తో చివరి తేదీ అయినందున హాజరు కాని నలుగురు అభ్యర్థులు ఈ నెల 21న తప్పనిసరిగా ఒరిజినల్ ఎడ్యుకేషనల్ ధ్రువపత్రాలతో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో హాజరు కాగలరని కోరారు. అదే విధంగా ఈ ఎంపికైన అభ్యర్థుల పరిశీలన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలో జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఎంతో క్రమ శిక్షణతో లక్ష్యంతో గ్రంథ పఠనం చేస్తే అమితమైన విజ్ఞానాన్ని సమపాదించుకోవచ్చని, సగటు మనిషి కొనుగోలు చేయలేని విలువైన గ్రంథాలు గ్రంథాలయంలో లభిస్తాయని, నేటి యువత పుస్తక పఠనం పై ఆసక్తి పెంచుకోవాలని, మనిషి సామాజిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడుతదన్నారు. పోటీపరీక్షలకు సంసిద్ధులు కావాలంటే తప్పనిసరిగా రోజు గ్రంథాలయానికి రావాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చేయాల్సిన పని గురించి సూచనలు చేశారు. విద్యార్థిని, విద్యార్థులుగా మీరు విజ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజాభివృద్ధికి దోహదపడాలన్నారు. అనంతరం , రిటైర్డ్ గ్రంథ పాలకులు, గంద్రకోటి లక్ష్మణ్, గూడ నరేందర్, పోచారపు ఉప్పలయ్య లను సన్మానించారు, గత వారం రోజులుగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మెమెంటో, ప్రశంస పత్రంతో బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గ్రంథాలయ పాఠకులు టీవీ రామ నరసయ్య, గంద్రకోటి లక్ష్మణ్ , గూడనరేందర్, లైబ్రేరియన్ జి విజేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి,అబ్బగాని భాస్కర్, అభిషేక్, శంకర్ గౌస్, నరేష్, శ్రీకాంత్, నల్ల ఉపేందర్, జానకి, సూరజ్ ఆర్ సి విజ్ఞాన్, హిమబిందు, కె ప్రభాకర్, వినయ్, గ్రంథాలయ పాఠకులు పుస్తక ప్రియులు కవులు కళాకారులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మొక్క కాదు రేవంత్ రెడ్డి

### - మహా వృక్షం ఆ కొమ్మను కూడ తాకలేవు
### - జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ నాయకులు



సిద్ధిపేట, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి నువ్వు ముఖ్యమంత్రివి అయినంత మాత్రాన కెసిఆర్ ని విమర్శించే స్థాయి నీది కాదని గుర్తుంచుకోమని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. బుధవారం నాడు ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంభాల ఎల్లారెడ్డి, సాయి గౌడ్లతో కలసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయకుంటే ఇవ్వాలా నువ్వు ముఖ్యమంత్రివి అయ్యేవాడివా? రేవంత్ రెడ్డి అని వారు అన్నారు. కేసీఆర్ మొక్క కాదని ఆయన మహావృక్షమని ఆ వృక్షం యొక్క కొమ్మను కూడా నువ్వు తాగలేవు రేవంత్ రెడ్డి అని అన్నారు. తెలంగాణలో కేసీఆర్ పాలన ఉన్నప్పుడు పరిశోధన కేంద్రాలకు కాళోజి పీవీ నరసింహారావు తెలంగాణ బిడ్డల పేర్లు పెట్టాడని ఇవాళ నువ్వు తెలంగాణకు సంబంధంలేని వాళ్ళ పేర్ల మీద తెలంగాణను ఏలాలని చూస్తున్నది నిజం కాదా.. కేసీఆర్ నిర్మించిన సచివాలయంలో తెలంగాణకు సంబంధము లేని వ్యక్తి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి అపహాస్యం చేసింది నువ్వు కదా.. తెలంగాణ పోరాటంలో ఏనాడు కూడా పాల్గొనని నీకు తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మి ఎనటికీ ఒక సామెత ఉండే తియ్యటి మాటలకు తీర్థం పోతే మల్ల వచ్చేవరకు ఇల్లు కాలి పోయిందట సుఖదుఃఖ మెరుకలేనోనికి అధికారం ఇస్తే గద్దెనెక్కినంక తెడ్డుచూపుతోంది నువ్వు కాదా.. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఇచ్చిన హామీలనే కాదు చెప్పనటువంటి పథకాలను ప్రవేశపెట్టి నిర్విఘ్నంగా కొనసాగించిన ఘనత ఇవాళ కేసీఆర్ ది రుణమాఫీ గురించి మాట్లాడతా ఉన్నావు కేసీఆర్ చేసిన రుణమాఫీ జరుగుతా ఉంటే ఎన్నికల సమయంలో కంప్లైంట్ చేసి రైతులకు రుణమాఫీ కాకుండా ఆపింది నువ్వు కాదా.. రైతులకు రైతుబంధు చేయకుండా ఆపింది నువ్వు కాదా.. డిసెంబర్ 9న గద్దెనెక్కి రైతుబంధు ఇస్తానని చెప్పి తెడ్డు చూపింది నువ్వు కదా.. ఇవన్నీ మర్చిపోయి ఇవాళ ప్రగల్భాలు పలుకుతా ఉన్నవ్ పులిని చూసి నక్క వాతలు పెట్టుకుంటే వాతలు ఎన్ని రోజుల్లో లేక మిగతా జంతువుల చేతిలో అవమానాలకు గురైనట్లు త్వరలోనే నీకు కూడా అదే శాస్తి జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇది గుర్తుంచుకో అని వారు హెచ్చరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్యాల పరిధిలోని అమన్ గల్ ఆరోగ్య ఆయుష్మాన్ మందిర్ (సబ్ సెంటర్) ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్యులు మరియు స్టాఫ్ సమయపాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే లాగా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలను ట్యాగ్ ఫెసిలిటీస్ కి పంపించాలని, 102 వాహనాన్ని వినియోగించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలలోపు అందరికీ 100 శాతం అయ్యేలాగా చూడాలని, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల్లో చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని క్షయ వ్యాధిని త్వరగా గుర్తించి ఆరు నెలల వరకు మందులు వాడినచో నయమవుతుందని అన్నారు. రికార్డులను పరిశీలించడం మరియు అన్ని ఆన్లైన్ లో అయ్యేటట్టుగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# మరుగుదొడ్డి వినియోగం మన ఆత్మగౌరవం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): మరుగుదొడ్డి వినియోగం మన ఆత్మ గౌరవమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో డిఆర్డీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ సామాజిక బాధ్యతగా మరుగుదొడ్డి వినియోగించాలని తెలిపారు. మరుగుదొడ్డిని పరిశుభ్రంగా, సుస్థిరంగా ఉపయోగించుకునేలా, ఎలాంటి మరమ్మతులు ఏర్పడకుండా ఉంచుకోవాలని సూచించారు. సంపూర్ణ స్వచ్ఛతకై నిరంతర కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మరుగుదొడ్డి వినియోగిద్దాం వ్యాధులను అరికట్టి ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఆరు బయట మల, మూత్ర విసర్జన చేయడం డయేరియా, కీటక జనిత వ్యాధులు సంక్రమించడానికి అవకాశాలున్నాయని అన్నారు. డిసెంబర్ 10వ తేదీ వరకు మరుగుదొడ్డి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం మానవ శారీరక ఆరోగ్యాన్ని కాపాడడం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం మరియు మరుగుదొడ్ల సౌకర్యాల కొరతకు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించడమేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మాణం వల్ల ప్రజలు సులభంగా మరుగుదొడ్లు ఉపయోగించాలని అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, మరుగుదొడ్లు లేని ప్రదేశాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యలపై ప్రభావం చూపకుండా పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యాలను మెరుగుపరిచాలని పేర్కొన్నారు. మనం అందరం కలసి, పారిశుద్ధ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మరుగుదొడ్లను నిత్య జీవితంలో భాగంగా చేసుకుని, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యగా సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించడాన్ని అలవాటు చేసుకోవాలని, పాత ఆచారాలను విడిచి ఆరోగ్యకరమైన జీవన విధానాలను అవలంబించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ అవినాష్, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఈఓ రాజేందర్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని గూడూరు మండలం, అయోధ్యపురం, గూడూరు, కేసముద్రం మండలం, ఉప్పరపల్లి, కోరుకొండపల్లి క్రాస్ రోడ్, కేసముద్రం, కలవాల గ్రామాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ, గిరిజన కార్పొరేషన్, ఐకెపి, సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల ప్రకారం రైతుల నుండి ధాన్యం సేకరించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని, ఓపి ఎమ్మెస్ ఆన్లైన్ విధానం ద్వారా రైతుల వివరాలను నమోదు చేసి ధాన్యం కొనుగోలుకు సంబంధించి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వాహకులు ఇన్చార్జులు ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలన్నారు. కలెక్టర్ వెంట సెంటర్ నిర్వాహకులు మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ సభని విజయవంతం చేయండి

### ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు



హన్మకొండ కేయు, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏబీఎస్ఎఫ్ 20వ ఆవిర్భావ సభనీ విజయవంతం చేయాలనీ కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ కెయూ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ ఆధ్వర్యంలో క్యాంటిన్ దగ్గర కరపత్రాలని విడుదల చేసిన ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ప్రధాన కార్యదర్శి బోట్ల నరేష్ లు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపరిష్కారం కోసం ఏ బీఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. అంబేద్కర్ పూలే కాన్షిరాం ఇతర మహనీయులు ఆశయాలు సాధించడానికి ఏబీఎస్ఎఫ్ ముందు వరసలో ఉండి పోరాటం చేయడం జరుగుతుందనీ అన్నారు. విద్యార్థులకు ఎక్కడ సమస్యలు ఎదురైనా అక్కడ ఏబీఎస్ఎఫ్ జెండా ఉంటుందని అన్నారు జిల్లాలో విద్యార్థులకోసం వారి సమస్యలపరిస్కారమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఏబీ ఎస్ ఎఫ్ సంఘాన్ని విద్యార్థులు ఆదరించాలని అన్నారు. ఈ నెల 30న కెయూ గ్రంథాలయం ముందు జరిగే ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ సభను విద్యార్థులందురు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీ రాజ్ చైతన్య అశోక్ గౌతమ్ మధు విష్ణు కిరణ్ వెంకటేష్ సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

### విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలి
### అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, విద్యతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. బుధవారం కేసముద్రం రోడ్డు లోని ఎన్. టి.ఆర్ స్టేడియంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ బిసి ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్మెట్రిక్ సంక్షేమ గృహాల క్రీడలకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ముఖ్య అతిదిగా హాజరై క్రీడలను ప్రారభించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి ఎం.నరసింహస్వామి మాట్లాడుతూ వాలీబాల్, కోకో కబడ్డీ, రన్నింగ్ వంటి క్రీడలు నిర్వహించారని మొత్తం 350 మంది బాల బాలికలు వివిధ క్రీడల్లో పాల్గొన్నారని ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడుతారని తెలిపారు. అనంతరం పోటీలలో విజేతలుగా నిలిచిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి జ్యోతి, గ్రౌండ్ వాటర్ అధికారి వేముల సురేష్, పి.డి లు, పి.ఈ.టీ లు సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కోటగుళ్ళలో మెపా అధ్యక్షుడు డా. శ్రీనివాస్ దంపతుల ప్రత్యేక పూజలు



భూపాలపల్లి, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో కార్తీక మాస ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ సంగీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరం గా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ళకు వచ్చిన శ్రీనివాస్ సంగీత దంపతులను ముదిరాజ్ మహాసభ మండల నాయకుల ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు చాడ కృష్ణస్వామి ముదిరాజ్ సోషల్ మీడియా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు ఆకుల సుభాష్,మెపా జిల్లా కోశాధికారి జోడు ఈశ్వర్, అల్లం స్వామి, జిల్లా సంయుక్త కార్యదర్శి సమ్మెట కృష్ణ, మత్స్యశాఖ మాజీ సొసైటీ చైర్మన్ మునగాల రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఈడ బోయిన రాకేష్ ముదిరాజ్ శివకృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### - సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేతో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సమీక్ష



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక,విద్య, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్ ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజేయాలని ఆయన కోరారు. గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిందన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన పనులకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సింగరేణి, కేటీపీఎస్, ఐటిసి,నవభారత్,బీటీపీఎస్ యాజమాన్యాలకు చెందిన ఉన్నతాధికారులు,జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య,సీపీఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ కుటుంబానికి మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఆర్థిక సహాయం

గోవిందరావుపేట, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని రాంనగర్ గ్రామంలోని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు నాయనమ్మ కొంపెల్లి సమ్మక్క 13-11-2024 రోజున చనిపోయినారు. అట్టి విషయం తెలుసుకుని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమరి లక్ష్మణ్ బాబు వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగినది మరియు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్. వారు 25 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగినది. మరియు రామ్ నగర్ మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ 25 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ మరియు అజ్మీర సురేష్ మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నలబోయిన కృష్ణారావు పాల్గొనడం జరిగింది.



# రైతులతో ముచ్చటించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

జనగామ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో రాష్ట్ర ప్రొహిబిషన్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు రాక సందర్భంగా పోతన నివాసం ఉన్న ప్రాంతాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పర్యటించి అక్కడ ఉన్న రైతులతో ముచ్చటించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సుడిగల కొమరయ్య మాట్లాడుతూ ధాన్యం క్వింటా రూ. 2300 లకు విక్రయించానని, క్వింటాకు 500 చొప్పున బోనస్ కూడా వచ్చిందని వివరించగా, రైతును రుణమాఫీ వర్తిచ్చిందా అని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. అందుకు రైతు స్పందిస్తూ రూ. 1,30,000 లు రుణమాఫీ పొందానని తెలియజేశారు. ఈ సందర్బంగా రాష్ట్రంలోనే 18 వేల కోట్లు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్సీ అక్కడ ఉన్న రైతులకు తెలియజేశారు. మరో రైతు కోట శోభ తో మాట్లాడగామహిళా రైతు స్పందిస్తూ ప్రభుత్వ పనితీరు బాగుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులకు అండగా నిలిచారన్నారు. వ్యవసాయం దండుగ కాదని పండుగ అని నిరూపించారన్నారు.



# జోనల్ క్రీడలలో ములుగు బాలికల ప్రతిభ

**- ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన సాంఘిక సంక్షేమం పాఠశాల విద్యార్థినులు**

**- రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులు**

**- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు**



ములుగు, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): జోనల్ స్థాయి క్రీడలలో ములుగు సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినులు పతకాల పంట పండించి, పలు క్రీడలలో ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు, ఈ నెల 11 నుండి 14 వరకు లక్షెట్టిపేటలో కాళేశ్వరం 10వ జోనల్ స్థాయి గురుకుల పాఠశాల క్రీడా పోటీలలో ములుగు సాంఘిక సంక్షేమ పాఠశాల బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, వివిధ క్రీడా అంశాలలో స్వర్ణ పతకాలు -8, రజత పతకాలు-2, కాంస్య పతకాలు -2 సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్, మరియు యూ -19సం.రాలలో కబడ్డీలో రన్నరప్, చెస్ స్వర్ణం, యూ -14 లో టెన్నికైస్ లో రన్నరప్ గా నిలిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు, ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద భాయ్ విద్యార్థులను అభినందించి, మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు స్నేహభావం ఏర్పడుతుందని, క్రీడలలో మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ప్రిన్సిపాల్ నర్మద భాయ్, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, పీడి. త్రివేణి, పీఈటి శ్రీలత, ఉపాధ్యాయులు, సహకార బృందం అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**- పేదలకు అండగా నిలుస్తున్న ఉత్తమ్**

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్**

పాలకీడు, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): నిరుపేదలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొండంత అండగా నిలుస్తున్నారని మాజీ సర్పంచ్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతిలాల్ నాయక్ అన్నారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బెట్టే తండా గ్రామంలో బుధవారం బండావత్ కమ్లికి మంజూరైన రూ 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులను ఆదుకునేందుకు మంత్రి ఉత్తమ్ చేస్తున్న కృషి మరువలేమని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామారావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేష్, శివాజీ కిషన్, వినోద్, సైదులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విజయాలు వివరించేందుకు కళాయాత్ర

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

వరంగల్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ప్రజా పాలన ఏడాది పూర్తి చేసు కుంటున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలు ప్రజలకు వివరించేందుకు ప్రజాపాలన విజయోత్సవ కళా యాత్రను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సమాచార పౌర సంబంధాల శాఖ, సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రజపాలన కళాయాత్ర వాహనాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు నిర్వహణకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఎలాంటి డీవియేషన్ రాకుండా కళాయాత్ర కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గ్రామ, మున్సిపల్ వార్డుల్లో విస్తృతంగా టీఎస్సెస్ కళాకారులు తమ ఆటా పాటలు, నాటికలు ద్వారా అవగాహన కల్పించడం ఈ కళా యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి రోజు మూడు గ్రామాల్లో ఆటపాటలు, నాటిక ప్రదర్శనలు నిర్వహించాలని అన్నారు. ఒక్కో కార్యక్రమం గంటన్నరకు తగ్గకుండా నిర్వహించలచాలని తెలిపారు. కార్యక్రమాలు ప్రజలను ఆకర్షించేలా ఉండాలని ఆ ప్రకారమే ప్రదర్శనల ప్రణాళిక రూపొందించామని, ప్రణాళికలు ప్రకారం కళాయాత్ర నిర్వహించాలని సూచించారు. ఈనెల 28వ తేదీన, డిసెంబర్ 3వ తేదీన రాష్ట్ర సాంస్కృతిక శాఖ నుంచి అంతాదుల నాగరాజు, ఆలేఖ్య కళా బృందాలచే జిల్లాలో భారీ కళా ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. టీఎస్సెస్ కళాకారులు, గ్రామీణ ప్రజలను చైతన్యపరిచే విధంగా ప్రదర్శనలు అందించాలని, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేరువ చేసే విధంగా కళా ప్రదర్శనలు జరగాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రాధాన్యంతో కూడిన షెడ్యూల్ ప్రకారం యాత్రలు కొనసాగాలని, ప్రజాపాలన కళా యాత్రలో ప్రజలు, అధికారులు, గ్రామ పెద్దలు ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఏదేని అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్వో ఆయుబ్ అలీ, టీఎస్సెస్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

నేరేడుచర్ల, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): గత ఆగస్టు నెలలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని స్వాగతిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డిలు సహృదయంతో ఎస్సీ ఏబిసిడి ని వర్గీకరించి మాదిగలకు సంపూర్ణ న్యాయాన్ని అందించాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ వర్గీకరణకు మాల సోదరులు కూడా సహకరించాలని ఎస్సీ రిజర్వేషన్లు ప్రభుత్వం 15శాతం రిజర్వేషన్ అమలు చేస్తే అందులో 10శాతం ఒక్క మాల సామాజిక వర్గానికి చెందిన సోదరులకే దక్కుతుందని వర్గీకరణ వల్ల ఎస్సీలలో 59 కులాలలో అన్ని వర్గాల వారికి సమన్యాయం సమకూర్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసి రాబోయే ప్రభుత్వ ఉద్యోగాలలో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీలలోని అన్ని వర్గాల వారికి సమ న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శ్రీను, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధపంగా ఆర్కె, ముకుందపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్, సోమవారం గ్రామ శాఖ అధ్యక్షులు పెదపంగ ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు దోరెపల్లి వెంకన్న, మచ్చ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వరదలకు కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతుల పనుల పరిశీలన

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్**

జనగామ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని కోమల్ల నుంచి కంచనపల్లి వరకు, ఖిలాషాపూర్, జఫర్ గూడెం గ్రామ పంచాయతీలలో గతంలో వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతుల పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు మరమ్మతు పనుల్లో వేగం పెంచాలని, గ్రావెలింగ్ తో సరైన విధంగా నింపి, దానిపై రోడ్డును పటిష్టంగా నిర్మించాలని కాంటాక్టర్ లకు సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట ఈఈ పీఆర్ శ్రీనివాస రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పాలకవీడు పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**-ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి**

**- అక్రమ రవాణాపై నిఘా పెంచాలని పోలీసులకు సూచన**

**- పిర్యాదుదారులతో స్నేహంగా మెలగాలి**

**- ప్రజలకు బరోసాకై కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలి**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**





సూర్యాపేట, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పరిశీలించారు. పిఎస్ నందు పరిసరాలు, రికార్డ్స్, నేరాల నమోదు, కేసుల దర్యాప్తు, కోర్టు ఫైల్స్ పరిశీలించారు. నేరాల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం వాహనాల తనిఖీలు, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయాలి అన్నారు. ప్రజలకు బరోసా కల్పించేలా కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహించాలి అని అధికారులకు ఆదేశించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి పిర్యాదుదారులకు కనీస సౌకర్యాలు కల్పించి, వారితో మర్యాదగా ప్రవర్తించి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అక్రమ రావణా చేసే వారిపై, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని పోలీసులకు సూచించారు. మండలానికి అంతరాష్ట్ర సరిహద్దు ఉన్నందున కృష్ణ పట్టి సరిహద్దు వెంట నిఘా పటిష్టం గా ఉంచాలని ఆదేశించారు. ఎవ్వరూ కూడా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు అని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇస్తే వేగంగా, అజాగ్రత్తగా వాహనాలు తోలుతూ ప్రమాదాల బరినపడతారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ చరమంద రాజు, ఎస్ఐ లక్ష్మినర్సయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాగి వస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిమాండ్**

ఏటూర్ నాగారం, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూరు నాగారం డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సర్వేలో భాగంగా అనేక సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ మాట్లాడుతూ కొండాయి ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయులు మద్యపానం తాగి బడికి రావడం విద్యార్థులకు పాఠాలు బోధించకుండా విద్యార్థులతో ఆడుకోవడం క్లాస్ రూమ్ లో బెంచీలు లేకపోవడం మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం కిచెన్ రూమ్ చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో 400 మంది విద్యార్థులు ఉంటే నాలుగు బాత్ రూమ్ లో ఉండడం అదేవిధంగా ఆ బాత్రూములు అపరిశుభ్రంగా ఉండడం స్థానికంగా ఉన్న వార్డెన్ లో హెచ్ఎం ఉపాధ్యాయుల మీద చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తరితులు మండల అధ్యక్షుడు కార్యదర్శులు ధనుష్, స్వామి సాంబశివరావు మందపల్లి స్వామి సాయి నితిన్ పాల్గొన్నారు



# కన్నేపల్లిలో ప్రారంభమైన వరిధాన్యం కొనుగోలు కేంద్రం

తాడ్వాయి, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): సమ్మక్క - సారలమ్మ తాడ్వాయి మండలంలో గల కన్నేపల్లి గ్రామంలో సారలమ్మ తల్లి దేవాలయం వద్ద ఎంఏసీఎస్ కన్నెపల్లి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించడం జరిగింది. ఇట్టి వరిధాన్యం కోనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సారలమ్మ తల్లి ప్రధాన పూజారులైన కాక సారయ్య, కాక కిరణ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొనగా గ్రామ మాజీ వార్డు సభ్యులు గొంది అప్పాయమ్మ గారు, మ్యాక్స్ సంఘం అధ్యక్షురాలు మెడిశెట్టి ఓమ్రా, కోనుగోలు కేంద్రం నిర్వాహకురాలు గొంది సరిత, గ్రామ కారోబార్ దబగట్ల నారాయణతో పాటుగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.



# రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

- గ్రామాలకు బ్రిడ్జి నిర్మాణాలతో పాటు రోడ్డు నిర్మాణ పనులు
- కల్లు గీత కార్మికులకు కటమయ్య సెప్టీ కిట్స్ పంపిణి
- మరమ్మతు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



వెంకటాపూర్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): రోడ్ల ఏర్పాటుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టనున్న నూతన రోడ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన రోడ్ల ప్రత్యేక మరమ్మతుల పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతొ కలసి శంకుస్థాపన చేశారు. అనంతరం లక్ష్మి దేవిపేట గ్రామము లోని అంగన్వాడీ కేంద్రములో రాష్ట్రములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారంభించడంలో భాగంగా అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్



పంపిణీ మంత్రి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టడానికి నిర్ణయం తీసుకొని నిధులు సైతం కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను జాతీయ రహదారులకు అనుసంధానం చేయడానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడినప్పుడే వారు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది వసతుల కల్పన అభివృద్ధి చెందుతుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో పాటు రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఇప్పటివరకు 20 లక్షల మందికి రైతుల రుణాలు మాఫీ చేసామని, రానున్న రోజులలో రైతు భరోసా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తాము ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రములో మొట్ట మొదటి సారిగా అంగన్వాడీ కేంద్రాల పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలు ఎక రూప దుస్తుల పంపిణీ ప్రారంభించడంలో భాగంగా , గతములో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి పిల్లలకి యూనిఫామ్ ఇవ్వడమే కాకుండా ఐదు రకాల ఫ్రీ స్కూల్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందనీ, ప్రైవేట్ స్కూల్ దీటుగా ఇంగ్లీష్ మీడియం చెప్పడం జరుగుతుందనీ, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం, అన్నప్రాస న గర్భిణీ స్త్రీలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా శిశు సంక్షేమ అధికారిని కె. శిరీష, మండల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, టీచర్లు, లబ్ధి దారులు, గర్భిణీ స్త్రీలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం ఎఫ్ఏ క్యూ నాన్యత ప్రమాణాలను పరిశీలించాలి



ములుగు జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు ఎఫ్ఏ క్యూ నాన్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నదో లేదో పరిశీలించి నాన్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు గాని బఫర్ గోదాములకు గాని తరలించాల్సిందిగా ఖరీఫ్ 2024-25 సీజన్ కి సంబంధించి ములుగు జిల్లాలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నాన్యత ప్రమాణాల ప్రకారం లేని ధాన్యాన్ని కొనుగోలు చేసి అటు రైతులకు ఇటు మిలర్లకు ఇబ్బందులకు గురి చేస్తే అట్టి కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్య తీసుకొనబడును. అదేవిదంగా రైస్ మిల్లర్లు మరియు బఫర్ గోదాం ఇన్చార్జీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి దిగుమతి చేసుకోగలరని ఆదేశించనైనది. అదేవిధంగా రైస్ మిల్లర్లు కానీ బఫర్ గోదాం ఇన్చార్జీలు కానీ కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన నాన్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని ఎటువంటి తూకంలో కోత విదంచకుండా దిగుమతి విషయంలో రైతులకు మరియు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా తప్పనిసరిగా దించుకోవలెను లేనిచో అట్టి వారిపైన కఠిన చర్యలు తీసుకోబడును. మరియు క్రిమినల్ కేసులు పెట్టబడునని ఆదేశించనైనది.

# ఆడ తోడు కోసం... వందల కిలోమీటర్ల నడక

అదిలాబాద్: మనుషులకే కాదు జంతువులకు కూడా ఇష్టాలుంటాయి, ప్రేమలుంటాయి, కోరికలూ ఉంటాయి. అదేదో సినిమాలో సుకుమార్ చెప్పినట్టు.. నిద్ర, ఆకలి, శృంగారం అనేవి మనుషులతో పాటు జంతువులకూ ఉంటాయి.అసలే అతి పెద్ద పులి. పైగా వయసు మీద ఉంది. హార్మోన్లు యుద్ధం చేస్తుంటే కోరికలతో రగిలిపోయింది. ఆడ తోడు కోసం వెతికింది. ఎక్కడ కూడా అడగాలి కనిపించలేదు. తన ఉన్న అడవిలో 1:3 అన్నట్టుగా ఒక్కో ఆడ పులికి మూడు మగ పులుల కాంపిటీషన్ ఉంది. వాటి బలం ముందు ఇది పెద్దగా ఆనదు. దీంతో కాళ్లకు పని చెప్పింది. తాను ఇన్నాళ్లుగా ఉన్న మహారాష్ట్ర అడవిని దాటింది. ఎదురొచ్చిన వాగులను దాటింది.అడ్డంగా ఉన్న బొగ్గు గనులను దాటింది తెలంగాణలోకి ఎంట్రీ ఇచ్చింది.. ఆదిలాబాద్ జిల్లాలోని మహబూబ్ ఘాట్ నుంచి నిర్మల్ జిల్లా పరిధిలోని అడవుల్లోకి వెళ్ళింది. అక్కడ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో ఆ పులి కదలికలు కనిపించాయి. అయితే ఆ పులి పేరు జానీ అని..కొంత కాలంగా అది ఆడ తోడు కోసం తిరుగుతోందని అటవీ శాఖ అధికారుల పరిశీలనలో తేలింది. జానీ మాత్రమే కాకుండా ఎస్ 12 అనే పేరు గల పులి కూడా ఇలానే తిరుగుతోందని అటవీశాఖ అధికారు లు వివరించారు. ముఖ్యంగా జానీ కొంతకాలంగా ఆదిలాబాద్ అడవుల్లోకి రావడం మహారాష్ట్ర వెళ్ళిపోవడం.. మళ్లీ అక్కడి నుంచి ఆదిలాబాద్ అడవుల్లోకి ఎంట్రీ ఇవ్వడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇలా ఏకంగా 500 కిలోమీటర్లు ఆ పులి నడిచింది.జానీకి ఆడ తోడు దొరకకపోవడంతో ఎట్టకేలకు అది మహారాష్ట్ర సరిహద్దుకు వంద మీటర్ల దూరంలో ఉన్నఅప్పారావుపేట బీట్ పరిధిలోని కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం పరిధిలోకి వచ్చే పెంబి అడవుల్లోకి వెళ్లిపోయింది. స్థానికంగా ఉన్న రైతులు జానీ పాదముద్రలు చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిం చారు. దీంతో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పెంబి తండ భీమన్న చెరువు ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు గుర్తించిన అధికారులు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు.. జానీ పాదముద్రలు నిర్మల్ జిల్లా కుంటాలమండలం లోని అటవీ ప్రాంతంలో.. మహారాష్ట్రకు సరిహద్దున 100 మీటర్ల దూరంలో అప్పారావుపేట బీట్ పరిధిలో జానీ ఆనవాళ్లు కనిపించాయి. అయితే ఈ సమాచారాన్ని తెలంగాణ అటవీశాఖ అధికారులు మహారాష్ట్ర అటవీశాఖ అధికారులకు అందిం చారు.. అయితే సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్ వద్ద పెద్దపులి కనిపించింది.. అదే మార్గంలో కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోకి వెళ్లిపోయిందని అధికారులు ప్రకటించారు.అయితే కవ్వాల్ ప్రాంతంలో ఆడపులులు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇక్కడ ఉన్న మగ పులులు జానీకి అంత అవకాశం ఇస్తాయా? అనేది అనుమాన మేనని అటవీశాఖ అధికారులు అంటున్నారు. ఒకవేళ అదే జరిగితే జానీ మళ్లీ మహారాష్ట్ర అడవిలోకి వెళ్లక తప్పదని వారు వివరిస్తున్నారు

# ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి

హైదరాబాద్: చలో ఢిల్లీ బహిరంగ సభ విజయవంతం చేయాలని, మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,మోడీ రాక్షస పాలనలో దేశవ్యాప్తంగా దళితులపై దాడులు అహరి కట్టలని టిపిసిసి ఎస్,సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంఛార్జి తిప్పారపు సంపత్ కోరారు.హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను తన అనుచరులతో విడుదల చేసిన టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంఛార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ చైర్మన్ ప్రీతం నాయకత్వంలో చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని నవంబర్ 26వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని చల్లో ఢిల్లీ తల్కాతొర స్టేడియంలో జాతీయ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే, కొప్పుల రాజు, రాజేష్ లిలోతియా, ముఖ్య నాయకులు పాల్గొంటారణి తెలిపారు. దేశవ్యాప్తంగా గత 10 సంవత్సరాల నుండి మోడి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, మీద అనేక దాడులు మతతత్వ వాదులు చేస్తుంటే మోడీ ప్రభుత్వం వారిని కాపాడుతూ వస్తుందని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేయాలని కుట్రతో ప్రజాస్వామ్యవాదుల పై కేసులు పెట్టి అనేక మందిని జైలుకు పంపించడం జరిగిందని, మోడీ ఏ రాజ్యాంగం ద్వారా నైతే ప్రధానమంత్రి అయ్యారో అదే రాజ్యాంగాన్ని నీరుగార్చాలని చూస్తున్నారని అన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లో దళితులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోవడమే కాకా ప్రశ్నించిన దళితులపై హీనంగా నగ్నంగా,ఎంతోమందిపై దాడులు చేస్తూ,హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం నేరస్తులకే వత్తాసు పలుకుతు. రాజ్యాంగాన్ని ఎత్తివేయాలని బిజెపి ప్రభుత్వం నాయక త్వంలో అనేక కుట్రలు చేస్తున్నారని, దీన్ని ప్రజలు ఇప్పటికే పసిగట్టారని దేశవ్యాప్తంగా ప్రజలంతా ఒక తాటిపైకి వచ్చి మోడీపై ఉద్యమం చేయ కుంటే రానున్న రోజుల్లో పూర్తిగా స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందని, ఆడవాళ్లు రోడ్డు మీద తిరుగలేని ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయని ,ప్రజలంతా చైతన్యవంతులై మోడీ ప్రభుత్వం పై దేశవ్యాప్తంగా పోరాటాలు చేయాలని పిలుపునిస్తున్నాము అని చెప్పారు.

# సోషల్ మీడియా వారియర్స్ పై ఎటాక్ మూడ్...

హైదరాబాద్: ఏపీలో సోషల్ మీడియా వేదికగా వివాదాస్పద కామెంట్స్, మహిళల వ్యక్తిగత హననానికి ఇబ్బంది కలిగేలా ప్రవర్తించిన సోషల్ మీడియా యాక్టివిస్టులను పోలీసులు అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. సేమ్ టు సేమ్ అదే రీతిలో తెలంగాణలో సైతం పోలీసులు అదే పంథాలో వివాదాస్పద కామెంట్స్ చేస్తున్న సోషల్ మీడియా యాక్టివిస్టులపై చర్యలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే వివాదాస్పద కామెంట్స్ చేస్తూ, రెచ్చగొట్టే ధోరణిలో సోషల్ మీడియాలో పోస్టులు పోస్ట్ చేస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న టిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. దీనితో ఏపీలో కొనసాగుతున్న అరెస్టుల పర్వం తెలంగాణకు పాకిందని ప్రచారం సాగుతోంది.బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ కొణతం దిలీప్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదులు నేపథ్యంలో సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే కోర్టు ఆదేశాలతో సిసిఎస్ లో విచారణకు దిలీప్ హాజరయ్యారు. విశాల్ అనంతరం దిలీప్ ను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అదుపులోకి తీసుకున్న పోలీసులు వైద్య పరీక్షల కోసం ఉస్మానియాకు తరలించారు. బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా ఇంచార్జ్ గా గల దిలీప్ అరెస్టు కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు షాక్ కు గురయ్యారు. సోషల్ మీడియా వేదికగా పలు వివాదాస్పద పోస్టులు పోస్ట్ చేశారన్నది ఆరోపణ కాగా, సీసీఎస్ పోలీసులు ఆదిశగా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అసలు సోషల్ మీడియా ద్వారా ఎన్ని అకౌంట్స్ హ్యాండిల్ చేస్తున్నారు? మహిళల వ్యక్తిగత హననానికి దారి తీసేలా పోస్టులు పోస్ట్ చేయడం వెనక కుట్ర ఏదైనా ఉందా? అనే కోణంలో కూడా పోలీసులు విచారించినట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్స్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అలాగే ఈ ట్రోలింగ్స్ వ్యవహారంతో మంత్రి కొండా సురేఖ సీరియస్ కావడం, ఆమె చేసిన కామెంట్స్ వివాదాస్పదమై సంచలనంగా మారి, ప్రస్తుతం న్యాయస్థానం లో విచారణ కొనసాగుతున్నాయి. అందుకే సోషల్ మీడియాలో హద్దులు మీరి పోస్టింగ్స్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలంగాణ పోలీసులు తెలుపుతున్నారు. ఎవరైనా రెచ్చగొట్టే ధోరణిలో పోస్టులను పోస్ట్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# కమలంలో కన్ఫ్యూజన్..

హైదరాబాద్: 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు కేంద్రమంత్రులు..ఓ రేంజ్లో హవా ఉండాల్సింది పోయి..అపోజిషన్ డైరెక్షన్లో నడుస్తుందట ఆ పార్టీ. ఎప్పుడు ఏ ఇష్యూను ఎత్తుకోవాలో..ఏ సమస్య మీద పోరాడాలో తేల్చుకోలేకపోతున్నారట. పబ్లిక్లో ఒక సమస్య మీద చర్చ జరుగుతుంటే..ఆ పార్టీ నేతలు పాత సమస్య మీద నిరసన తెలుపుతున్నారట.బీఆర్ఎస్ పవర్లో ఉన్నప్పుడు బీజేపీ దూకుడే వేరు. కేసీఆర్ను ఓడించి తామే అధికారంలోకి వస్తామన్నంతగా ఫైట్ చేశారు కమలం లీడర్లు. సీన్ కట్ చేస్తే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారు. అయినా గతంలో కంటే రాష్ట్రంలో బీజేపీకి ఎమ్మెల్యేలు, ఎంపీ సీట్లు ఎక్కువే ఉన్నాయి. రాష్ట్రం నుంచి ఇద్దరుకేంద్రమంత్రులు కూడా ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మీద పోరాడాల్సినంత గట్టిగా పోరాడటం లేదని బీజేపీ క్యాడరే అసంతృప్తిగా ఉన్నారట. మూడు, నాలుగు నెలలుగా సమస్య ఒకటి అయితే..బీజేపీ పోరాడుతోన్న ఇష్యూ మరొకటిగా మారుతోంది. ఒక సమస్యపై హాట్ హాట్ చర్చ జరుగుతుంటే మరొక సమస్యను కమలనాథులు భుజాన వేసుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఏ ఇష్యూను ఎప్పుడు ఎత్తుకోవాలోకమలం లీడర్ల మధ్య కోఆర్డినేషన్ మిస్ అవుతుందట. తెరమరుగైన సమస్యపై పోరాటానికి కార్యాచరణను తీసుకుంటున్నారట. దానికి ఉదాహరణగా చాలా సమస్యలను పార్టీ నేతలే ప్రస్తావిస్తున్నారట.ఆగస్ట నెలలోరాష్ట్రమంతా రైతు రుణమాఫీపై చర్చ జరుగుతున్న సమయంలో.. బీజేపీ నేతలంతా హర్యానా, జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో నిమగ్నం అయ్యారు. ఆలస్యంగా రైతు సమస్యలపై ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేశారు బీజేపీ నేతలు. బీజేపీ నేతలు రైతు సమస్యలపై ధర్నా చేస్తున్నప్పుడు రాష్ట్రంలో హైడ్రా ఇష్యూ పీక్స్లో ఉంది. కానీ అప్పుడు ఆ సమస్యను పట్టించుకోకుండా రైతుల అంశంపై పోరాటాలు చేశారు బీజేపీ నేతలు. ఇక హైడ్రాపైపోరాటాలు చేయాల్సిన సమయంలో గ్రూప్ వన్ వాయిదా వేయాలంటూ ఛలో సెక్రటేరియట్ నిర్వహించారు. గ్రూప్ వన్ విద్యార్థుల కోసం ధర్నా చేయాల్సిన సమయంలో మూసీ అంశాన్ని ఎత్తుకుని ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేపట్టారు.ఇప్పుడు లేటెస్ట్గా రాష్ట్రమంతా లగచర్ల ఫార్మా సిటీ అంశంపై చర్చ జరుగుతోంది. బీజేపీ నేతలు మాత్రం సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడో విసిరిన సవాల్ను స్వీకరిస్తూ..ఇప్పుడు మూసీ పరివాహక ప్రాంతాల్లో బస చేసే కార్యాచరణ తీసుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో పడుకుంటే మీకు బాధ తెలుస్తుందన్న సీఎం వ్యాఖ్యలపై బీజేపీ ఇప్పుడు స్పందించింది. మూసీ ఏరియాల్లో 20 చోట్ల 20మంది నేతలు బస చేస్తున్నారు.ఇలా ఆలస్యంగా మేల్కొనడానికి కారణం లేకపోలేదంటున్నారు పార్టీ నేతలు. ఒకవైపు జాతీయ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు, మరోవైపు రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను సమన్వయంచేసుకుని పోరాటాలు చేయడంలో వెనకబడుతున్నారట రాష్ట్ర బీజేపీ నేతలు. అందువల్లే సమస్య ఒకటైతే బీజేపీ చేసే పోరాటం మరొకటి ఉంటుందని పార్టీ కార్యాలయంలోనే టాక్ వినిపిస్తుంది. ఇంతగా బీజేపీ నేతలు బిజీగా ఉండేలా జాతీయ నాయకత్వం అప్పజెప్పిన కార్యాచరణ ఏంటీ అంటే. సభ్యత్వ నమోదు. ఇదే మూడు నెలలుగా పార్టీ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బీజేపీలో ఏ ఇద్దరు నేతలు కలుసుకున్న ఇదే అంశంపై చర్చనడుస్తోంది. మీరు ఎన్ని సభ్యత్వాలు చేయించారంటే.. మీరెన్ని చేయించారని..పార్టీ మెంబర్ షిప్ డ్రైవ్ మీద ఫోకస్ పెట్టారట నేతలు. ఏ జిల్లాలో ఎక్కువ సభ్యత్వ నమోదు జరిగింది.? ఏ ఎంపీ నియోజకవర్గంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు అయ్యాయనే అంశంపై పార్టీ నేతలంతా దృష్టి పెట్టారు. దీంతో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన నేతలు పార్టీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడంతో..లేటెస్ట్ రాజకీయ పరిణామాలపై పోరాడటానికి కోఆర్డినేషన్ మిస్ అవుతోందట. ఇప్పుడు ఇదే కారణంతో మూసీపై సీఎం రేవంత్ చేసిన సవాల్ను ఆలస్యంగా స్వీకరించారు

# ఎయిర్ పోర్టుకు లైన్ క్లియర్

వరంగల్: రాష్ట్రంలో ప్రాచీన ఎయిర్ పోర్టుగా పేరున్న వరంగల్ లోని మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు లైన్ క్లియర్ అయింది. దాదాపు 32 ఏళ్ల కిందట మామునూరు ఎయిర్ పోర్టు మూత పడగా.. ఇన్నాళ్లు దానిపునరుద్ధరణ అంశం కాగితాలకే పరిమితం అయింది. ఎయిర్ పోర్టు పునరుద్ధరణపై ప్రభుత్వం సీరియస్ ఫోకస్ పెట్టిందివరంగల్ ఎయిర్పోర్ట్ పునరుద్ధరణకు లైన్ క్లియర్ అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు జీఎంఆర్ సంస్థ 150 కిలోమీటర్ల నిబంధనను విరమించుకోగా.. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాల భూ సేకరణకు రూ.205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ నెల 19న వరంగల్ కు రానున్న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎయిర్ పోర్టు పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టనున్నారుమామునూరు విమానాశ్రయానికి మొత్తం 1,875 ఎకరాల స్థలం ఉండేది. ఈ స్థలంలో 6.6 కి.మీ రన్ వే, పైలట్, సిబ్బంది క్వార్టర్స్, పైలట్ శిక్షణ కేంద్రం, ఒకటి కన్నా ఎక్కువ టెర్మినళ్లు ఉండేవి. కాగా, విమానాశ్రయానికి చెందిన 468 ఎకరాల భూమిలో టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్, పోలీస్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 700 ఎకరాల్లో ప్రభుత్వ డెయిరీ పాం నిర్మించారు. మిగిలిన స్థలం చుట్టూ రక్షణగా ఇటీవల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రహరీ నిర్మించారు. ఇక మిగిలిన దాంట్లో విమానాశ్రయాన్నిఅంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి 943.14 ఎకరాల భూమి అవసరం కాగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. దానికి తోడు అదనంగా కావాల్సిన మరో 253 ఎకరాల భూమిని అధికారులు గతంలోనే గుర్తించారు. కానీ భూ సేకరణ అంశం కొన్నాళ్లుగా ఆగుతూ సాగుతూ వచ్చింది.గత బీఆర్ఎస్ సర్కారు కూడా భూ నిర్వాసితులకు పరిహారం ఇచ్చి భూమిని సేకరించడం పట్ల అశ్రద్ధ వహించింది.బీఆర్ఎస్ సర్కారు దాదాపు పదేళ్ల పాటు నాన్చుతూ రాగా.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అడుగు ముందుకు వేసింది. దీంతో విమానాశ్రయం డీపీఆర్ రెడీ చేయాల్సిందిగా ఆర్ అండ్ బీ శాఖ ఎయిర్ ఆథారిటీ ఆఫ్ ఇండియాను కోరనుంది మామూనూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కావాల్సిన భూమిలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయం, అసైన్డ్ భూములు,లే అవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలున్నాయి. దీంతో ప్రభుత్వం భూ సేకరణకు నిధులు విడుదల చేసింది. దీంతో భూ సేకరణకు అడ్డంకి తొలగిపోయి నట్లైంది. అంతేగాకుండా మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ కుజీఎంఆర్ సంస్థ పెట్టిన 150 కి.మీ నిబంధనను విరమించుకుంది. భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని ఇటీవల మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ సత్యశారద సమక్షంలో హామీ ఇచ్చారు.దీంతో తొందర్లోనే కొత్త రన్ వే విస్తరణ, టెర్మినల్ భవనాలు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), నేవిగేషనల్ ఇన్ స్ట్రుమెంట్ ఇన్స్టాలేషన్ జరగనున్నాయి. కాగా ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఈ నెల 19న వరంగల్ పర్యటనకు రానున్న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నారు. తొందర్లోనే ఇక్కడి నుంచి గాలి మోటార్లు ఎగరనుండటంతో ఓరుగల్లు జనాల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# సన్న వడ్లకు బోనస్ చెల్లింపు రైతులకు శుభ పరిణామం

-రైతుల్లో వెల్లివిరుస్తున్న హర్షాతీరేఖాలు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని: సన్న రకం వరి సాగు చేసి... కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు ప్రభుత్వం బోనస్ చెల్లింపులు చేయడం శుభ పరిణామమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం మల్లెపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమా సురేష్ రెడ్డి, సిరిపురం కేంద్రాన్ని డైరెక్టర్ దాసరి లక్ష్మి-మొండయ్య, విలోచవరం, నాగారం, గుంజపడుగు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ముందుగా రైతులకు మద్దతు ధరను జమ చేసి ఆ తదుపరి ఆర్థిక శాఖ బోనస్ లెక్కల వివరాలను ఈ కుబేర్ కు పంపి రైతుల ఖాతాల్లో జమ చేస్తుండటం ప్రతిపక్షాలకు ఒక చెంపపెట్టని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు ప్రతి క్వింటాళ్ కు రూ.500బోనస్ ఇస్తుండటం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధతతకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి, ఎన్నికల మ్యానిపెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో అనేక పథకాలు అమలుచేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రైతు భరోసా పథకం ద్వారా పంట పెట్టుబడి సాయం అందించనుందని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, ఉడుత మాధవి- పర్వతాల్ యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి, రాం రాజశేఖర్ ఊదరి లచ్చయ్య, కుంట రాజు, ఇందారపు అనిల్, ఎరుకల మధు, కౌటం రమేష్, కోరవేన రవి,రొడ్డ రాజేశ్వర్ రావు, పర్శవేన మోహన్, మద్దెల రాజయ్య, ఇందారపు సదయ్య, శశికళ, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# 23 వేల బ్యాంకు శాఖలు...

**- 50 కోట్ల మంది కస్టమర్లు... రోజుకు 20 కోట్ల లావాదేవీలు...**

**- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డులు**

ముంబై: దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు ఎస్‌బీఐ 100 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ ప్రత్యేక రోజున దేశ ఆర్థిక మంత్రి దేశంలోని 50 కోట్ల మందికి పైగా కస్టమర్లకు రిటర్న్ గిఫ్ట్‌లను అందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సామాన్య ప్రజల కోసం బ్యాంక్ మరో 500 శాఖలను ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎస్‌బిఐ 100వ పుట్టినరోజు సందర్భంగా ప్రకటించారు. అంటే దేశంలోని నగరాల నుంచి మారుమూల ప్రాంతాలకు ఎస్‌బీఐ పరిధి మరింత పెరగనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మొత్తం నెట్‌వర్క్‌ను 23,000కి తీసుకెళ్లేందుకు మరో 500 శాఖలను ప్రారంభించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం తెలిపారు. ముంబైలోని ప్రభుత్వ రంగ బ్యాంకు ప్రధాన శాఖ 100వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీతారామన్ మాట్లాడుతూ 1921 సంవత్సరం నుంచి బ్యాంకు పరిమాణం గణనీయంగా పెరిగిందని చెప్పారు. మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేయడం ద్వారా ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎ఼ఎ) ఏర్పడింది. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎస్‌బీఐగా మార్చేందుకు ప్రభుత్వం 1955లో పార్లమెంట్‌లో చట్టం చేసిందన్నారు. 1921లో 250 శాఖల నెట్‌వర్క్ ఇప్పుడు 22,500కి పెరిగింది. ఎస్‌బిఐకి 22,500 శాఖలు ఉన్నాయని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మరో 500 శాఖలను ప్రారంభించను న్నట్లు సీతారామన్ చెప్పారు. అంటే శాఖల సంఖ్య 23,000కు పెరగనుంది. బ్యాంకింగ్ రంగంలో ఎస్‌బీఐ సాధించిన వృద్ధి ప్రపంచ రికార్డుగా ఉండాలి. దేశంలోని మొత్తం డిపాజిట్లలో ఎస్‌బీఐకి 22.4 శాతం వాటా ఉందని ఆమె చెప్పారు. అలాగే, ఇది మొత్తం రుణాలలో ఐదవ వంతు వాటాను కలిగి ఉంది . 50 కోట్ల కంటే ఎక్కువ మంది వినియోగదారులకు సేవలు అందిస్తోంది. బ్యాంక్‌లో డిజిటల్ ఇన్వెస్ట్ మెంట్ బలంగా ఉందని, ఇది ఒక రోజులో 20 కోట్ల జఖఎ లావాదేవీ లను నిర్వహించగలదని మంత్రి సీతారామన్ చెప్పారు. ఇది 1921లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకుల విలీనం లక్ష్యాన్ని మించిపోయిందని ఆర్థిక మంత్రి అన్నారు. శతాబ్దాల నాటి ఏకీకరణ ఉద్దేశం ప్రజలకు బ్యాంకు సేవలను విస్తరించడమే. ముంబైలోని ా఼ఎ ప్రధాన శాఖ హెరిటేజ్ బిల్డింగులో ఉంది. ఇది 1924లో ప్రారంభించబడింది. ఈ శాఖకు సంబంధించి రూ.100 స్మారక నాణేన్ని ఆర్థిక మంత్రి విడుదల చేస్తూ దేశవ్యాప్తంగా 43 ఎస్‌బీఐ శాఖలు శతాబ్దానికి పైగా నాటివని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సీతారామన్ 1981 ? 1996 మధ్య బ్యాంక్ చరిత్రను వివరించే పత్రాన్ని కూడా విడుదల చేశారు. అలాంటి మరో పత్రాన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. 2014 నుండి ప్రతి పౌరునికి చేరువ కావడానికి ా఼ఎ చేస్తున్న ప్రయత్నాలలో వేగవంతమైన వృద్ధిని ఇది ప్రతిబింబిస్తుంది.

# ఓఆర్ఆర్ దాటేసిన రియల్ ఎస్టేట్

హైదరాబాద్ : హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ దూసుకుపోతుంది. ఔటర్ రింగ్ రోడ్డు దాటి రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. అలాగే ఈ ఏడాది మూడో త్రైమాసికంలో(జులై-సెప్టెంబర్) నగరంలో 12700 ఇండ్లు అమ్ముడయ్యాయి. వెస్ట్ హైదరాబాద్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. గృహ విక్రయాలు క్రమంగా స్పీడందుకుంటున్నాయి. ఈ ఏడాది మూడో త్రైమాసికం జులై-సెప్టెంబర్ మధ్య నగరంలో 12700 ఇండ్లు అమ్ముడు పోయాయి. మరో 13900 యూనిట్లు విక్రయానికి రెడీ అయ్యాయి. అయితే రెండో త్రైమాసికంతో పోలిస్తే ఇండ్ల విక్రయాలు 16 శాతం క్షీణించాయి. కొత్త యూనిట్లు ఒక శాతం పెరిగాయని అనరాక్ అధ్యయనం ప్రకటించింది. హైదరాబాద్ వెస్ట్ జోన్ లో గృహ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఈ క్వార్టర్ లో మొత్తం ఇళ్ల అమ్మకాల్లో 53 శాతం వెస్ట్ జోన్ లోనే జరిగాయి. అనంతరం నార్త్ జోన్ లో 28 శాతం, సౌత్ జోన్ లో 13, ఈస్ట్ జోన్ లో 4 శాతం గృహాలు అమ్ముడయ్యాయి. ఇక సెంట్రల్ హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాలు ఒక శాతంగా ఉన్నాయి. దేశంలోని ఏడు మెట్రో నగరల్లోని ఇండ్ల అమ్మకాల్లో హైదరాబాద్ వాటా 12 శాతంగా ఉంది. హైదరాబాద్ నగరంలో అపార్ట్‌మెంట్ల ఒక చదరపు అడుగు ధర సగటున రూ.7,150 లుగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. మూడో త్రైమాసికంలో హైదరాబాద్‌లో లక్షల గృహాల ఇన్వెంటరీ ఉందని సమాచారం. నగరంలో తొలిసారిగా ఇన్వెంటరీ లక్ష యూనిట్లను దాటిందని ఈ సర్వే సంస్థ తెలిపింది. దేశంలోని ఇన్వెంటరీలో 18 శాతం హైదరాబాద్ నగరానిదే ఉంది. ఇందులో వెస్ట్ హైదరాబాద్ దే హవా. నగరంలో గత మూడు నెలల్లో ఇళ్ల అద్దెలు 1 నుంచి 4 శాతం, అపార్ట్‌మెంట్లలో చదరపు అడుగు ధరలు 3 నుంచి 5 శాతం మేర పెరిగాయని తెలుస్తోంది. చదరపు అడుగు ధర సగటున ఎల్బీనగర్ లో రూ.6800, మియాపూర్ లో 6700, గచ్చిబౌలీలో రూ.8900, కొండాపూర్ లో రూ.8600గా ఉంది. డబుల్, ట్రిపుల్ బెడ్ రూమ్ ఇండ్ల అద్దెలు నెలకు రూ.14-42 వేల మధ్యలో ఉన్నాయి. మూడో త్రైమాసికంలో నగరంలో 13900 ఇండ్ల యూనిట్లు విక్రయానికి సిద్ధం కాగా.. వీటిల్లో లగ్జరీ గృహాల వాటా అత్యధికంగా ఉంది. వీటిల్లో 60 శాతం ఇండ్లు రూ.1.5 కోట్లకు పైగా ధర ఉన్న ప్రీమియం గృహాలే ఉన్నాయి. రూ.40 నుంచి 80 లక్షల ధర ఉన్న ఇండ్లు 3 శాతం, రూ.80 లక్షల-రూ.1.5 కోట్ల ధర ఉన్న యూనిట్ల వాటా 37 శాతం, రూ.1.5 నుంచి 2.5 కోట్ల ధర ఉన్న ఇండ్ల వాటా 40 శాతం, రూ.2.5 కోట్ల కంటే ఎక్కువ ధర ఉన్న ఇండ్ల యూనిట్ల వాటా 20 శాతంగా ఉందని అనరాక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి పెట్టింది పేరు. దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్ లో హైదరాబాద్ కు గణనీయమైన వాటా ఉంది. అయితే నగరంలో రియల్ ఎస్టేట్ ఔటర్ రింగ్ రోడ్ దాటిపోయింది. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఇండిపెండెంట్ హౌస్‌లు రింగ్ రోడ్డు అవతల ఎక్కువగా లభ్యమవుతున్నాయి. విల్లాలు ఎక్కువగా ఔటర్ రింగ్ రోడ్ తర్వాతనే నిర్మిస్తున్నారు. పదేళ్లలో హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం బాగా విస్తరించింది. ఔటర్ రింగ్ రోడ్డును దాటి నగరం విస్తరించింది. విజయవాడ, ముంబయి, నాగపూర్, శ్రీశైలం హైవేల సమీపంలో ఔటర్ ఎగ్జిట్ నుంచి రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఈ ఏరియాలో ధరలు క్రమంలో పెరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇక్కడ మధ్యతరగతికి అందుబాటులో ధరలు ఉన్నాయి. చిరుద్యోగులు కొనుగోలు చేసేలా అపార్టుమెంట్లు ఉన్నాయి. ఉద్యోగులు సైతం కొనుగోలు చేసేలా ఇండిపెండెంట్ హౌస్‌లు అందుబాటులో ఉన్నాయి.

# 52 ఏళ్ల తరువాత వరంగల్‌కు మాస్టర్ ప్లాన్

వరంగల్: వరంగల్ మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. దీంతో వరంగల్ అభివృద్ధి పరుగులు పెడుతుందని జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. అసలు మాస్టర్ ప్లాన్ అంటే ఏంటీ..వరంగల్ మహా నగరాన్నిప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం లభించింది. నగర అభివృద్ధికి 1972 లో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ మాత్రమే ఇప్పటికీ అమల్లో ఉంది. ఈ నేపథ్యంలో కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా), గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) అధికారులు కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించారు. ఇది దాదాపు దశాబ్ధ కాలానికిపైగా ప్రభుత్వం వద్దే పెండింగ్‌లోఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో వరంగల్ మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు అర్ధ శతాబ్ధం తరువాత వరంగల్ మహా నగరానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ అమలుకు నోచుకుంది. ఏ నగరానికైనా ప్రతి 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడుమాస్టర్ ప్లాన్ తయారు చేయాల్సి ఉంటుంది. భవిష్యత్తు అవసరాలు, చేపట్టబోయే ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలి. ఇలా వరంగల్ నగరానికి చివరగా 1972లో అప్పటి అవసరాల మేరకు మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. దాదాపు 52 ఏళ్లు దాటినా ఇప్పటికీ అదే ప్లాన్ అమలు అవుతోంది. గతంతో పోలిస్తే వరంగల్ నగర రూపురేఖల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. దీంతో కుడా అధికారులు విజన్ 2041తో 2013లోనే మాస్టర్ ప్లాన్ తయారు చేశారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం మారిపోవడంతో మాస్టర్ ప్లాన్ అంశం మరుగున పడిపోయింది. వరంగల్ నగరం స్మార్ట్ సిటీ, అమృత్,హృదయ్ లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఎంపిక కాగా.. గతంతో పోలిస్తే నగర జనాభా విపరీతంగా పెరిగింది. దీంతో 2013లో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ ఆ తరువాత వివిధ కారణాల వల్ల కనుమరుగవగా..2018లో మాస్టర్ ప్లాన్ అంశాన్ని అప్పటి ప్రభుత్వ పెద్దలు తెరమీదకు తెచ్చారు. కుడా అధికారులు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పనులు చేపడుతున్న 'లీ అసోసియేట్స్' అనే ప్రైవేటు ఏజెన్సీ సంస్థతో కలిసి.. మాస్టర్ ప్లాన్‌లోస్వల్పంగా మార్పులు చేర్పులు చేశారు. ఆ తరువాత అభ్యంతరాలు స్వీకరించి, అందులో సాధ్యమైన వాటిని పరిష్కరించి 2018లోనే మాస్టర్ ప్లాన్‌కు తుది రూపు తీసుకొచ్చారు. చివరకు 2020 మార్చి 11నఅప్పటి పురపాలక మంత్రి కేటీఆర్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాస్టర్ ప్లాన్ ను ఆమోదిస్తూ సంతకం చేశారు. ఆ తరువాత ఫైల్ అప్పటి సీఎం వద్దకు వెళ్లగా.. మాస్టర్ ప్లాన్‌పై ప్రభుత్వం నుంచి అధికారిక ఆమోద ముద్ర పడలేదు. దీంతో పదేళ్ల నుంచి కుడా మాస్టర్ ప్లాన్?2041కాగితాల దశలోనే ఉండిపోయింది. కొన్నేళ్ల నుంచి మాస్టర్ ప్లాన్ ఆమోదానికి నోచుకోక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. మాస్టర్ ప్లాన్‌ను విజన్ 2050తో తయారు చేయాలని ఆదేశించారు. దీంతో మాస్టర్ ప్లాన్‌లో మళ్లీ మార్పులు, చేర్పులు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కుడా మాస్టర్ ప్లాన్‌కు అమోదం తెలిపి, వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి అడుగులు వేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటిం చారు. ఈ నేపథ్యంలో ఆదివారం కుడా మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. కొన్నేళ్లుగా ఊరిస్తున్న ఈ అంశానికి తెరపడ గా.. వరంగల్‌లో భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అడ్డంకులు తొలగిపోయి నట్లు అయ్యింది. కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ దాదాపు 1,805 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. దాని పరిధిలో హనుమ కొండ, వరంగల్, జనగామ జిల్లాల్లోని మొత్తం19 మండలాలు, 181 గ్రామాలు, 3.3 లక్షల ఇళ్లు, 14 లక్షల వరకు జనాభా ఉంది. ఇదివరకు రూపొందించిన 'మాస్టర్ ప్లాన్?2041' లో వివిధ ప్రాజెక్టులు, నిర్మాణాలు, ఇతర భవిష్యత్తు అవసరాలకు అనుకూలంగా ఉండేందుకు మాస్టర్ ప్లాన్‌ను 14 జోన్లుగా విభజించారు. అందులో రెసిడెన్షియల్, కమర్షియల్, ఇండస్ట్రియల్, మిక్స్‌డ్ యూజ్ జోన్, పబ్లిక్ యుటిలిటీస్ జోన్, పబ్లిక్ అండ్ సెమీ పబ్లిక్ జోన్, గ్రోత్ కారిడార్?1, 2 రీక్రియేషన్ జోన్, విలేజ్ ఎక్స్టెన్షన్ జోన్, ట్రాన్స్ పోర్ట్ జోన్, అగ్రికల్చర్ జోన్, ప్రొటెక్టెట్ అండ్ అన్ డెవలపెబుల్ యూజ్ జోన్, హెరిటేజ్ కన్జర్వేషన్ జోన్ ఇలా మొత్తం 14 రకాల జోన్‌లుగా విభజించారు. ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌కు ఆమోద ముద్ర పడటంతో.. ఇకనుంచి వరంగల్ నగర అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా సాగే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి జిల్లా ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తొమ్మిది నెలలుగా ధర్నాలు చేస్తున్నాం

**భూములిచ్చేది లేదు**

**లగచర్ల గిరిజనులు**

న్యూఢిల్లీ: ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల కమిషన్ లగచర్ల ఘటన బాధిత కుటుంబాలు కు పిర్యాదు చేసాయి. ప్రభుత్వం, పోలీస్ ల దుశ్చర్యలపై ఫిర్యాదు చేసారు. బాధితులవెంట మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్,ఎమ్మెల్యే కోవా లక్ష్మీ,మాజీ ఎంపీ మలోతు కవిత,మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్,మాజీ జెడ్పి ఛైర్మన్ తుల ఉమ తదితరులున్నారు. లగచర్ల బాధితులు మాట్లాడుతూ మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా మేము చాలా ధర్నాలు చేస్తున్నాం. మేము ధర్నాలు చేసినప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి రాత్రి 500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి మాపై దౌర్జన్యం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారు. మిగిలిన మగవాళు ఊరు వదిలి పారిపోయారు. మేము మా భూములు ఇవ్వమని చెబుతున్నా. మా భూములను వదిలేయాలి. మా వారిని వదిలేయండి. మాకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా అంటే మేము ఎలా బతకాలి. ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోంది. మా ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారు. ఎనిమిది రోజులుగా మా పిల్లలు ఎక్కడున్నారో తెలియదు వారిని కూడా తీసుకెళ్తామని చెబుతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా బతికాం. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం. మా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వం. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే మమ్మల్ని బెదిరించి పంపించారని అన్నారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారు. 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని రైతులు చెబుతూనే ఉన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారు. కొట్టారు. బూతులు తిట్టారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారు. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారు. మళ్లీ ఏం చేస్తారోనని భయపడుతున్నారు. తమకు అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుంది. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి సోదరుడు బాధితులకు ఉరి శిక్ష పడుతుందని బెదిరిస్తున్నాడు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చాం. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించాం. ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తాం. న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాం. కొద్ది రోజులుగా బాధితులు ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని అన్నారు. బీఆర్ఎస్ నేత మాలోతు కవిత మాట్లాడుతూ తాతాలు, తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించింది. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడు. కానీ లగచర్లలో మా తండా వాసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. 90 శాతం లంబాడాలు మద్దతు ఇస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారు. మా గిరిజనుల భూముల జోలికి రావద్దని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. లగచర్ల బాధితులకు గిరిజన బిడ్డలందరం అండగా ఉంటామని అన్నారు.

# మరో రియల్ మోసం

హైదరాబాద్: హైదరాబాద్ లో మరో భారీ మోసం వెలుగు చూసింది. ప్రీ లాంచ్ పేరుతో ఒక సంస్థ బాధితులను నట్టేట ముంచేసింది. కొంపల్లిలో వెంచర్ పేరుతో బాధితుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసింది భారతి బిల్డర్స్ అనే సంస్థ. ఆపై ల్యాండ్ ను వారి పేరున రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేస్తోంది. సుమారు 450 మంది నుంచి 200 కోట్ల రూపాయలు వసూలు చేసింది. బాధితుల తమ డబ్బు తమకు తిరిగివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. భారతి బిల్డర్స్ ఫైనాన్షియర్ సునీల్ అహుజ నివాసం ముందు బాధితులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని కోరారు. హైదరాబాద్ నగరంలో మరొక ప్రీ లాంచ్ మోసం వెలుగులోకి వచ్చింది. కొంపల్లిలోని భారతి బిల్డర్స్ బాధితులంతా పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. లోటస్ పాండ్ లోని కొంపల్లి వెంచర్స్ భారతి బిల్డర్స్ ఫైనాన్షియర్ సునీల్ అహుజ ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. గడిచిన కొన్నిరోజులుగా కొంపల్లిలోని ప్రైమ్ ఏరియాలో ఆరున్నర ఎకరాల విస్తీర్ణంలో భారతి బిల్డర్స్ ల్యాండ్ కొనుగోలు కోసం సుమారుగా 450 మంది కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసింది. ఒక్కొక్కరి దగ్గరి నుంచి సుమారుగా 40 నుంచి 50 లక్షల రూపాయల వరకు డబ్బు చెల్లించుకుంది. ల్యాండ్ రిజిస్ట్రేషన్ మాత్రం వారి పేరుతో చేయలేదు. దీనికి సంబంధించి బాధితులు తమ డబ్బు తమకు తిరిగివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అనేకమార్లు వారి చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని వాపోయారు. దీంతో పాటు కస్టమర్ల పేరుతో కొనుగోలు చేసిన ల్యాండ్ ను భారతి బిల్డర్స్ వారు మరొక దగ్గరి తనఖా పెట్టి పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నట్లు వారికి తెలిసింది. దాంతో తాము మోసపోయామని తెలుసుకున్న బాధితులు లబోదిబోమన్నారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేసన్ లో ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ సీసీఎస్ లోనూ ఫిర్యాదు చేశారు. రెండేళ్లు కావొస్తున్నా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉదయం పెద్ద సంఖ్యలో బిల్డర్ ఇంటి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు.

# క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజం

**వాటి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుంది**

సంగారెడ్డి: క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజమని వాటి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉంటుందని బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు. అందులో భాగంగా ముందు ముందు జరగబోయే క్రికెట్ టోర్నమెంట్లలో పాల్గొనడానికి క్రికెట్ క్రీడారంగంలో ఎంతో నైపుణ్యం అవసరమని అన్నారు.. సంగారెడ్డి జిల్లా, సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి.మోయిన్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ముఖ్య బృందం పిలుపుమేరకు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ కు బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ మోయిన్ పాషా, టీ.జి.ఎఫ్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మమత, ఉప సర్పంచ్ ఎండి మగ్దుం , మాజీ సర్పంచ్ సయ్యద్ అజీమ్ ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మద్దికుంట గ్రామం యొక్క భవిష్యత్తు యువకుల చేతుల్లో ఉందని అందుకు యువకులను మంచి మార్గంలో నడిపించేందుకు ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ను ఎండి మోయిన్ పాషా నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. అదేవిధంగా ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో విజయం సాధించిన ఎం.కె బాయ్స్ క్రికెట్ టీంకు మరియు ఫైనల్ వరకు వచ్చిన ఎం.కె వరియర్స్ క్రికెట్ టీం కు అభినందనలు తెలుపుతూ ముందు ముందు మద్దికుంట గ్రామానికి క్రికెట్ క్రీడారంగంలో మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎం.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎండి మోయిన్ పాషా మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సహకరించిన హర్షద్, వెంకట్ రెడ్డి, నజీర్, ముక్తార్, తోటి మిత్ర బృందానికి మరియు మద్దికుంట గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మద్దికుంట గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి

**విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి**

జగిత్యాల: రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించే దిశగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కృషి చేస్తుందని విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సంఘాల కార్యదర్శులు, వ్యవసాయ అధికారులతో విత్తనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆ సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ కార్యకలాపాలను ముమ్మరం చేయనట్టు ఆయన తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించే తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ సహకార సంఘాలు ప్రోత్సహించాలని ఆయన కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రాచుర్యం కల్పించాలన్నారు. వ్యవసాయ రంగంలో విత్తనాలదే కీలక భూమిక అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సహకార అధికారి సి.హెచ్, మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయినా తెలంగాణ సీడ్స్ విత్తనాలు రైతాంగానికి అందించడంలో సహకార సంఘాలు తోడ్పాటునందించాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న డి.సి.ఎం.ఎస్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ టీఎస్ సీడ్స్ విత్తనాల విక్రయానికి డీ.సీ.ఎం.ఎస్ లు తమ వంతు తోడ్పాటునందిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని మండల వ్యవసాయ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**- ప్రజావాణి ఫిర్యాదులు 41**

జగిత్యాల: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బిఎస్. లత ,గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, డిఆర్డిఓ రఘువరన్, జగిత్యాల,మెట్పల్లి, కోరుట్ల ఆర్డీవోలు, వివిధ జిల్లా స్థాయి అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# వారి భవితవ్యంపై చర్చ.. ఆస్ట్రేలియాలోనే ఉండాలంటూ అగార్కర్‌కు బీసీసీఐ ఆదేశం!

టీమ్ఇండియా ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది.

ఈ క్రమంలో బీసీసీఐ తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. భారత క్రికెట్ జట్టు సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్‌ను ఆస్ట్రేలియాలోనే ఉండాలని బీసీసీఐ ఆదేశించింది. జట్టును ఎంపిక చేసిన తర్వాత ఏ పర్యటనకైనా కోచ్‌తోపాటు ఆటగాళ్లు మాత్రమే వెళ్తారు. కానీ, ఇప్పుడు అజిత్ అగార్కర్‌ను ఐదు టెస్టులు జరిగేవరకూ ఆసీస్‌లోనే ఉండాలని చెప్పడం వెనక పెద్ద కారణమే ఉంది. సీనియర్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాతోపాటు రవిచంద్రన్ అశ్విన్ భవిష్యత్తుపై చర్చించేందుకు అగార్కర్‌ను ఉండమని చెబుతున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

న్యూజిలాండ్‌తో స్వదేశంలో టెస్టు సిరీస్ ఓడిపోవడంతో జట్టు సెలక్షన్ కమిటీ, కోచింగ్ బృందంపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. దీంతో గంభీర్‌తో కలిసి అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటనలో జట్టు ఆటగాళ్ల ఆటతీరును నిశితంగా పరిశీలించనున్నారు. సీనియర్లతో చర్చించి.. ఎంతకాలం ఆడతారనేది తెలుసుకోవాలని చీఫ్ సెలక్టర్‌కు సూచించినట్లు తెలుస్తోంది. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ దాదాపు నెలన్నర రోజులపాటు సాగనుంది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ (వన్డే ఫార్మాట్) సందడి మొదలుకానుంది. వన్డే ప్లేయర్లుగా రోహిత్, విరాట్ ఇప్పటికీ యాక్టివ్‌గానే ఉన్నారు. ఒకవేళ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు భారత్ అర్హత సాధిస్తే జూన్ వరకు సీనియర్లు అందుబాటులో ఉంటారు. నాలుగో డబ్ల్యూటీసీ సీజన్‌ను (2025-27) ఇంగ్లండ్‌తో భారత్ ఐదు టెస్టుల సిరీస్‌తో (2025) ప్రారంభించాల్సి ఉంటుంది.



ఈ సీజన్ ముగిసేసరికి రోహిత్‌కు 39, విరాట్‌కు 38 ఏళ్లు వచ్చేస్తాయి. ఇక వన్డే ప్రపంచకప్ 2027లోనే జరగనుంది. వారినే కొనసాగిస్తారా? కొత్త కుర్రాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలా? అనేది మేనేజ్‌మెంట్ ముంగిట ఉన్న అతిపెద్ద సవాలు. అందుకోసమే ఇప్పటినుంచే సీనియర్లను గమనించే అవకాశం ఉందనేది క్రికెట్ వర్గాలు చెబుతున్న మాట. "కివీస్‌తో సిరీస్ ఓటమితో జట్టుపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయని గంభీర్, అగార్కర్‌కు తెలుసు. ఇప్పుడు ఆసీస్‌తో భారీ సిరీస్‌ను ఆడనుంది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి జట్టును గమనించి.. భవిష్యత్తు కోసం నిర్ణయాలు తీసుకోనున్నారు. కొత్తగా జట్టును నిర్మించాలంటే కనీసం ఏడాదిన్నర సమయం అవసరం. అందుకోసం సీనియర్లు ఎప్పటివరకు అందుబాటులో ఉంటారు? కుర్రాళ్లకు అవకాశం ఇస్తూ వెళ్లాలా? అనే విషయాలపై ఓ స్పష్టతకు రానున్నారు" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

# తొలి టెస్టులో గిల్ ఆడటంపై మా నిర్ణయం చెప్పేదప్పుడే: భారత కోచ్

ఆస్ట్రేలియాతో తొలి టెస్టులో భారత కూర్పుపై స్పష్టత రావడం లేదు. పెర్త్ మ్యాచ్‌లో వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఆడతాడా? లేదా? అనేది ఇంకా సందిగ్ధతలోనే కొనసాగుతోంది. వార్మప్ మ్యాచ్ సమయంలో వేలికి గాయమైంది. తర్వాత నెట్స్‌లోనూ ప్రాక్టీస్ చేయలేదనే వార్తలు వచ్చాయి. స్కానింగ్‌లోనూ చీలికలు వచ్చినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, తాజాగా భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ స్పందిస్తూ గిల్ గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు. అతడిని నిశితంగా గమనిస్తున్నామని.. పరిస్థితి మెరుగవుతూనే ఉందని వెల్లడించాడు. అయితే, గిల్‌ను తొలి టెస్టు బరిలోకి దింపడంపై మాత్రం స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.

"శుభ్‌మన్ గిల్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. బీసీసీఐ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోంది. అతడిని ఆడించడంపై ఇప్పుడే ఏమీ చెప్పలేం. తొలి టెస్టు ఉదయమే గిల్ ఆడటంపై నిర్ణయం తీసుకుంటాం. మ్యాచ్ ప్రాక్టీస్‌లో గిల్ ఎలాంటి ఇబ్బంది లేకుండానే ఆడాడు. అతడి విషయంలో సానుకూలంగానే ఉన్నాం. ఇక షమీపై మా దృష్టి ఉంది. దాదాపు ఏడాది నుంచి అంతర్జాతీయ మ్యాచుల్లో ఆడలేదు. అతడు పునరాగమనం చేస్తే గొప్ప విజయమే అవుతుంది.



మా మద్దతు ఎప్పుడూ షమీకి ఉంటుంది. అతడు ప్రపంచ స్థాయి బౌలర్. దేశవాళీ క్రికెట్‌లో తన సత్తా ఏంటో మరోసారి చూపించాడు" అని మోర్నీ (%వీశీతీఅవ వీశీతీనవత్రీ%) వెల్లడించాడు. శుక్రవారం నుంచి పెర్త్‌వేదికగా ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం కానుంది.

# ఐసీసీ ర్యాంకింగ్స్.. ఏకంగా 69 స్థానాలు ఎగబాకి సూర్యకుమార్‌ను వెనక్కినెట్టిన తిలక్ వర్మ

టీమ్ఇండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి దూసుకొచ్చాడు. ఏకంగా 69 స్థానాలు ఎగబాకి సూర్యకుమార్ యాదవ్ ను వెనక్కి నెట్టి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు.

ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్ వరుసగా మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు. తిలక్ వర్మ తన టీ20 కెరీర్‌లో టాప్-10లో నిలవడం ఇదే మొదటిసారి. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఈ హైదరాబాదీ కుర్రాడు అదరగొట్టాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో శతకాలు బాది ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. సఫారీలతో నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో తిలక్ 198 స్ట్రైక్‌రేట్‌తో 280 పరుగులు చేశాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కలిపి 20 సిక్సర్లు బాదాడు.

సంజు 17 స్థానాలు జంప్

ఇదే సిరీస్‌లో రెండు శతకాలు బాదిన సంజు శాంసన్ 17 స్థానాలు ఎగబాకి 22వ స్థానంలో నిలిచాడు. అతను తన ఐదు ఇన్నింగ్స్‌ల్లో మూడు శతకాలు ఉండటం విశేషం. యశస్వి జైస్వాల్ ఎనిమిదో స్థానంలో, రుతురాజ్ గైక్వాడ్ 15వ స్థానంలో ఉన్నారు. ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్య రెండు స్థానాలు మెరుగై తిరిగి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. అక్షర్ పటేల్ 13వ స్థానంలో కొనసాగుతున్నాడు. భారత్‌పై మూడో టీ20లో 17 బంతుల్లోనే 54 పరుగులు చేసిన



దక్షిణాఫ్రికా పేస్ ఆల్‌రౌండర్ 65 స్థానాలు జంప్ చేసి 14వ స్థానాన్ని దక్కించుకున్నాడు.

10 స్థానాలు ఎగబాకిన అక్షర్ పటేల్

టీమ్ఇండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ 10 స్థానాలు ఎగబాకి 13వ స్థానంలో నిలిచాడు. అర్ష్‌దీప్ సింగ్ మూడు స్థానాలు మెరుగై టాప్-10లోకి వెళ్లాడు. అతను ప్రస్తుతం 9వ స్థానంలో ఉన్నాడు. రవి బిష్ణోయ్ ఒక స్థానం దిగజారి ఎనిమిదో స్థానంలో ఉన్నాడు.

# భారత్‌ను భయపెడుతున్న కోహ్లీ.. ఫామ్ కాదు, సాలిడ్ రీజన్ ఉంది

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సర్వం సిద్ధమైంది. ప్రస్తుత క్రికెట్‌లోని టాప్-2 టీమ్స్ మధ్య భీకర పోరుకు మరికొన్ని గంటల సమయమే మిగిలి ఉంది. టెస్ట్ క్రికెట్‌లో యాషెస్ లెవల్‌ను దాటేసిన బీజీటీకి మరో రెండ్రోజుల్లో తెరలేవనుంది. దీంతో ఈ సమరానికి భారత్-ఆసీస్‌లు రెడీ అవుతున్నాయి. తమ బెస్ట్ ఎలెవన్‌తో బరిలోకి దిగి తొలి మ్యాచ్‌లో గెలవాలని భావిస్తున్నాయి. దీటైన వ్యూహాలను సిద్ధం చేస్తూ సిరీస్‌లో ఆధిక్యంలోకి దూసుకెళ్లాలని చూస్తున్నాయి. అయితే టీమిండియాను మాత్రం ఓ సమస్య తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అదే విరాట్ కోహ్లీ. కింగ్ ఫామ్‌లో లేడు కాబట్టి అదే ప్రాబ్లమ్ అనుకునే ప్రమాదం ఉంది. కానీ కోహ్లీ బ్యాటింగ్ గురించి కాదు.. అసలు వర్రీకి మరో రీజన్ ఉంది. అదేంటో ఇప్పుడు చూద్దాం..

మొదటికే మోసం

పెర్త్ టెస్ట్‌కు ముందు మెన్ ఇన్ బ్లూకు కోహ్లీ భయం పట్టుకుంది. అతడి ఇంజ్యూరీ టీమ్ మేనేజ్‌మెంట్‌లో గుబులు రేపుతోంది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్నప్పుడు విరాట్‌కు గాయమైందని వినిపిస్తోంది. కింగ్‌తో పాటు క్లాస్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు కూడా ఇంజ్యూరీ అయిందని తెలుస్తోంది. అయితే గాయం తీవ్రత పెద్దగా లేదని.. ఇప్పుడు అంతా ఓకే అని సమాచారం. కానీ దీనిపై క్రికెట్ ఎక్స్‌పర్ట్స్, మాజీ క్రికెటర్లు మాత్రం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిరీస్‌లోని ఒక్క మ్యాచ్ కూడా జరగకముందే ఇలా గాయాల బారిన పడితే ఎలా? అని ప్రశ్నిస్తున్నారు. సుదీర్ఘ సిరీస్ కాబట్టి గాయం తిరగబడితే పరిస్థితి ఏంటని క్వశ్చన్ చేస్తున్నారు. కంగారూ లాంటి టాప్ టీమ్‌తో ఆడేటప్పుడు ప్లేయర్లు ఫిట్‌గా ఉండాలని.. ఇప్పుడు ఏమీ కాలేదని కవర్ చేసి ఆడిస్తే మొదటికే




మోసం వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఫస్ట్ వికెట్ డౌన్

కోహ్లీ-రాహుల్ ఫుల్ ఫిట్‌గా ఉంటేనే ఆడించాలని లేదంటే రెస్ట్ ఇవ్వాలని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ముఖ్యంగా విరాట్ ఫిట్‌నెస్ విషయంలో మరింత జాగ్రత్తతో ఉంటే బెటర్ అంటున్నారు. వయసు, బిజీ షెడ్యూల్‌ను దృష్టిలో పెట్టుకొని విరాట్‌కు విశ్రాంతిని ఇస్తే బాగుంటుందని.. లేకపోతే కెరీర్ మీద ప్రభావం పడే డేంజర్ ఉందని వార్నింగ్ ఇస్తున్నారు. కాగా, బీజీటీ మొదలవక ముందే ఇంట్రాస్క్వాడ్ వార్మప్ మ్యాచ్ స్టార్ట్ అవగానే ఒక వికెట్ పడిపోయింది. యంగ్ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ వేలికి గాయమైంది. చీలికలు వచ్చాయని స్కానింగ్‌లో తేలింది. దీంతో అతడు సిరీస్ మొత్తానికి దూరమయ్యే ఛాన్సులు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో కోహ్లీ, రాహుల్ గాయాలు మేనేజ్‌మెంట్‌ను మరింత కలవరానికి గురిచేస్తున్నాయి.

# కోహ్లి పాకిస్తాన్‌లో ఆడాలని అనుకుంటున్నాడు: పాక్ దిగ్గజ బౌలర్ షాకింగ్ కామెంట్స్

చాంపియన్స్ ట్రోఫీ-2025.. వచ్చే ఏడాది జరుగనున్న ఈ మెగా టోర్నీ వేదిక విషయమై ఇప్పటి వరకు స్పష్టత రాలేదు. ఈ ఐసీసీ ఈవెంట్‌కు సంబంధించిన ఆతిథ్య హక్కులను దక్కించుకున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) తమ దేశంలోనే మ్యాచ్‌లన్నింటినీ నిర్వహించాలని పట్టుబడుతోంది. మరోవైపు.. తమ ఆటగాళ్ల భద్రత దృష్ట్యా టీమిండియాను పాకిస్తాన్‌కు పంపేది లేదని.. బీసీసీఐ అంతర్జాతీయ క్రికెట్ మండలికి తేల్చిచెప్పేసింది.


తాము ఆడబోయే మ్యాచ్‌లను తటస్థ వేదికలపై నిర్వహించేలా హైబ్రిడ్ విధానం కావాలని ఐసీసీని కోరింది. అయితే, పీసీబీ మాత్రం ఇందుకు ఒప్పుకొనే ప్రసక్తే లేదని పంతానికి పోతోంది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మాజీ క్రికెటర్లు టోర్నీ నిర్వహణ అంశంపై తమ అభిప్రాయాలు పంచుకుంటున్నారు.

కోహ్లికి పాకిస్తాన్‌లో ఆడాలని ఉంది

ఈ క్రమంలో పాక్ దిగ్గజ పేసర్ షోయబ్ అక్తర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చాంపియన్స్ ట్రోఫీ తమ దేశంలో నిర్వహించే అవకాశం లేదని.. ఏదేమైనా చివరిదాకా ఆశావాదంతోనే ఉంటామని పేర్కొన్నాడు. ఇక టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లికి కూడా పాకిస్తాన్‌కు రావాలని ఉందని.. ఇక్కడ గనుక అతడు సెంచరీ చేస్తే కెరీర్ పరిపూర్ణం అవుతుందంటూ అక్తర్ వ్యాఖ్యానించాడు.

ఐసీసీకి 95- 96 వరకు స్పాన్సర్‌షిప్ ఇండియా నుంచే

"చాంపియన్స్ ట్రోఫీ వేదిక విషయంలో మా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం వస్తుందని భావిస్తున్నాం. ఐసీసీకి 95- 96 వరకు స్పాన్సర్‌షిప్ ఇండియా నుంచే వస్తుందనేది




కాదనలేని వాస్తవం. ఇక ఇప్పుడు ఈ టోర్నీ గురించి ఇరుదేశాల ప్రభుత్వాలదే తుదినిర్ణయం.

బీసీసీఐ గానీ.. పీసీబీ గానీ ఈ అంశంలో నిర్ణయం తీసుకోలేవు. విరాట్ కోహ్లి మొదటిసారి పాకిస్తాన్‌లో ఆడాలని కోరుకుంటున్నాడు. పాకిస్తాన్ కూడా అతడు మా దేశంలో ఆడితే చూడాలని ఉవ్విళ్లూరుతోంది. పాకిస్తాన్ గడ్డ మీద విరాట్ సెంచరీ చేస్తే.. ఆ ఊహే ఎంత బాగుందో కదా! అదే జరిగితే అతడి కెరీర్ పరిపూర్ణం అవుతుంది. నమ్మకం లేదు పెద్ద పెద్ద టోర్నీలను పాకిస్తాన్ విజయవంతంగా నిర్వహించలేదనే అపవాదు ఉంది. కనీసం ఈసారైనా అది తప్పని నిరూపించాలని పీసీబీ సిద్ధమవుతోంది. కానీ.. ఈ ఈవెంట్ పూర్తిస్థాయిలో ఇక్కడే జరుగుతుందనే నమ్మకం లేదు. అయితే, చివరి నిమిషం వరకు మేము ఆశలు కోల్పోము. నేనైతే టీమిండియా పాకిస్తాన్‌కు వస్తుందనే ఇప్పటికీ నమ్ముతున్నా" అని షోయబ్ అక్తర్ ఓ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

# భారత జట్టులోకి పుజారా వస్తాడా..!

భారత్ న్యూజిలాండ్ తో ఆడిన టెస్టులన్నీ ఓడిపోయింది. ఈ మూడు టెస్ట్ ల్లో ఇండియా ఓడిపోవడానికి ప్రధాన కారణం.. నిలకడగా బ్యాటింగ్ చేసే బ్యాట్స్ మెన్ లేకపోవడం. డిఫెండబుల్ బ్యాట్స్ మెన్ జట్టులోని లేని సందర్భంలో ఇండియా ఆస్ట్రేలియాతో పర్యటనకు వెళ్లింది. ప్రస్తుతం జట్టులో ద్రవిడ్, పుజారా లాంటి ఆటగాళ్లు లేరు. దీంతో ఇండియా ఆట తీరు ఎలా ఉంటుందో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. పుజారాను జట్టులోకి తీసుకునే అవకాశం ఉన్నా సెలక్టర్లు ఎంపిక చేయలేదు. ప్రస్తుతం పుజారా ఫామ్ లేమితో బాధపడుతుండడంతో ఎంపిక చేయనట్లు తెలిసింది. అయితే 2018-19, 2020-21 సిరీస్‌లలో పుజారా ఆస్ట్రేలియా బౌలర్లకు పరీక్ష పెట్టాడు. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ బంతులను ఎదుర్కొన్నాడు. శరీరానికి దెబ్బలు తగిలినా మొండిగా ఆడాడు. 2018-19లో 74.42 సగటుతో 521 పరుగులతో సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా పుజారా నిలిచాడు. అప్పుడు టీమిండియా సిరీస్ గెలిచింది. 2020-21 పర్యటనలో పుజారా ఏకంగా 928 బంతులను ఆడాడు. జట్టులో ఛతేశ్వర్ పుజారా లేకపోవడంపై ఆస్ట్రేలియా బౌలర్ స్పందించాడు. ఇది సంతోషకరమైన వార్త అని హేజిల్‌వుడ్ అన్నాడు. పుజారా క్రీజులో ఎక్కువ సమయం గడిపి బౌలర్లను అలసిపోయేలా చేస్తాడని అతను అభిప్రాయపడ్డాడు. పుజారాను ఎంపిక చేయాలని




కొంత మంది డిమాండ్ చేస్తున్నారు. అయితే 2020 నుండి పుజారా ఫామ్ కోల్పోతూ వస్తున్నాడు. గత నాలుగేళ్లలో ఈ వెటరన్ ప్లేయర్ 28 టెస్టు మ్యాచ్ లు ఆడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. పుజారా ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ చేశాడు. దీంతో అతన్ని ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయలేదు. పుజారా లేని లోటు శుభ్ మన్ గిల్ తీరుస్తారని భావిస్తున్నారు. మొదటి టెస్ట్ కు అతను దూరమయ్యాడు. తొలి టెస్ట్ కు ముందు భారత ఆటగాళ్ల గాయాల బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది. మొదటి టెస్ట్ లో భారత్ బుమ్రా నాయకత్వంలో బరిలోకి దిగుతోంది.

# ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల.. మూడోస్థానానికి చేరిన యువ సంచలనం తిలక్ వర్మ

ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో వరుస సెంచరీలు సాధించిన టీమిండియా యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ ఏకంగా 69 స్థానాలను మెరుగుపరుచుకొని ఏకంగా టాప్-కి చేరుకున్నాడు.

తిలక్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు సంపాదించడం ఇదే తొలిసారి. ఇంగ్లండ్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను వెనక్కి నెట్టి భారత స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో పాండ్యా బ్యాట్‌తో పాటు బాల్‌తోనూ అద్భుత ప్రదర్శన చేశాడు. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-1 తేడాతో గెలుచుకున్నది. టీ20 ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ నంబర్ వన్ ర్యాంక్‌కు చేరుకోవడం ఇది రెండోసారి. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ నాలుగో స్థానంలో, శ్రీలంక మాజీ కెప్టెన్ వనిందు హసరంగ ఐదో స్థానంలో నిలిచారు. దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో టీమిండియా యువ ఆటగాడు తిలక్ 280 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. దాంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 69 స్థానాలను మెరుగుపరుచుకొని మూడోస్థానానికి చేరుకున్నాడు.

నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఆస్ట్రేలియా ఆటగాడు ట్రావిస్ హెడ్ కొనసాగుతుండగా.. రెండోస్థానంలో ఇంగ్లండ్ ఆటగాడు ఫిల్ సాల్ట్ ఉన్నాడు. ఇక టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఒక స్థానం దిగజారి నాలుగో స్థానానికి చేరుకున్నాడు.

దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో రెండు సెంచరీలు సాధించిన సంజూ శాంసన్.. టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకుల జాబితాలో 17 స్థానాలను మెరుగుపరుచుకొని 22వ స్థానానికి చేరాడు. ట్రిస్టన్ స్టబ్స్ మూడు స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి, హెన్రిచ్ క్లాసెన్ ఆరు స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నారు. శ్రీలంక కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కుశాల్ మెండిస్ టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 12వ ర్యాంక్‌కు చేరుకోగా, వెస్టిండీస్‌కు చెందిన షాయ్ హోప్ 16 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకున్నాడు. కాగా, పాకిస్థాన్‌పై హాఫ్ సెంచరీ చేయడంతో ఆస్ట్రేలియా ఆటగాడు మార్కస్ స్టోయినిస్ 10 స్థానాలు ఎగబాకి 45వ స్థానానికి చేరుకున్నాడు. భారత ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ మూడు స్థానాలు ఎగబాకి తొమ్మిదో స్థానానికి చేరుకున్నాడు. అతని కెరీర్లో ఇదే బెస్ట్ ర్యాంకింగ్ కావడం విశేషం.

# ఫుట్‌బాల్ అభిమానులకు గుడ్‌న్యూస్.. కేరళలో ఆడనున్న లియోనిల్ మెస్సి

తిరువనంతపురం: ఫుట్‌బాల్ లెజెండరీ ప్లేయర్ లియోనిల్ మెస్సితో పాటు అర్జెంటీనా జట్టు వచ్చే ఏడాది కేరళలో పర్యటించనున్నారు. అక్కడ ఓ ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడనున్నారు. కేరళ క్రీడాశాఖ మంత్రి అబ్దురహ్మాన్ ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఆ మ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. అర్జెంటీనా జట్టు కేరళలో రెండు మ్యాచ్‌లు ఆడనున్నట్లు ఆయన తెలిపారు. కొచ్చి వేదికను ఖరారు చేశారు.

అయితే అర్జెంటీనాతో తలపడే జట్టు కోసం ఇంకా అంచనా వేస్తున్నారు. ఖతార్ లేదా జపాన్‌తో అర్జెంటీనా తలపబడే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో స్పెయిన్‌లో జరిగిన చర్చలు దీనిపై నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఏఎఫ్ఏకు చెందిన బృందం త్వరలో కేరళలో పర్యటించనున్నారు. ఆ మ్యాచ్‌లకు స్పాన్సర్‌గా వ్యవహరించేందుకు కేరళ వ్యాపార సంఘాలు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**